మార్చి 2014 | ₹ 20

# చంపక్



# Alive

## Photo Competition




- **1st Prize ₹1000** • **2nd Prize ₹600**
- **3rd Prize ₹350**

**Plus Consolation Prizes of ₹150 Each**







## Rules & Regulations

1. The competition is open to all photographers: amateurs and professionals.
2. Anybody can submit any number of photographs. They must be accompanied by the coupon given below.
3. Photographs should be in 12cm x 18cm (5″ x 7″) size, in colour.
4. Every photograph must have the tag in front/back mentioning: (1) Name and address of the entrant, (2) Title, (3) Location, (4) Camera used.
5. In the case of single person photographs, all photographs must be accompanied by a certificate by the entrant that he has obtained permission of the person photographed and in case any dispute arises, he will be responsible for any damage/ loss caused to the publishers in this matter.
6. A certificate that the photograph is entirely an original work and has not been published or utilised in any manner anywhere else previously must accompany every entry.
7. In case of prize-winning entries, complete copyright in terms and rules will rest with the publishers of ***Alive***.
8. Proper sized, stamped and self-addressed envelope must accompany the entries for the return of unaccepted photographs; other-wise they will not be returned.
9. ***Alive*** magazine does not undertake any responsibility for any loss or damage to the photographs in transit or otherwise.
10. In case of any dispute, only Delhi Courts will have the jurisdiction in this matter.

---

I am sending along with this coupon [ | ] photograph (s) for ***ALIVE* PHOTO COMPETITION**.

I agree to all the terms and conditions of the competition and certify that the photographs sent are my own personal work and have not been published or utilised in any manner anywhere else previously.

Name (IN BLOCK LETTERS)______________________________

Address____________________________________

__________________________________________

City__________State__________Pin code____________

Country__________Email:________________________

***Mail to:*** **PHOTO COMPETITION EDITOR, *Alive* Magazine, Delhi Press, Rani Jhansi Road, New Delhi 110055.**
*www.caravanalive.com*

# చంపక్

మార్చి 2014 సంచిక - 177

వ్యవస్థాపకులు
విశ్వనాథ్
1917 - 2002



## కథలు


| | |
|---|---|
| అసలైన హోలీ | 4 |
| దీపూ హోలీ వేడుక | 11 |
| నిజమైన హోలీ రంగులు | 25 |
| రుచికరమైన కేక్ | 32 |
| అసలు గాడిద ఎవరు? | 37 |
| చెదిరిన రంగులు | 42 |
| టోనూ హోలీ ఆట | 55 |


## వినోదం విజ్ఞానం


| | |
|---|---|
| చిన్నారి కలంతో | 36 |
| ఏమిటో చెప్పండి | 41 |
| ష్... నవ్వొద్దు... హహ్హహ్హ | 50 |


## చిత్ర కథలు


| | |
|---|---|
| గ్రీన్ లైఫ్ బ్యాంకులో డమరూ | 10 |
| చీకూ | 18 |
| తాతగారు, పారా ఒలింపిక్స్ | 48 |


## ముఖ చిత్రం




జంబో గోల్ఫ్ ఆడాలనుకుంటున్నాడు. కానీ చీకూ, మీకూ హోలీ ఆటలో మునిగిపోయారు

## ప్రత్యేక పేజీలు


| | |
|---|---|
| మేనకా ఆంటీ జవాబులు | 9 |
| ఆసక్తికర విజ్ఞానం | 30 |


ఎడిటర్ & పబ్లిషర్ ● పరేష్ నాథ్

**CHAMPAK TELUGU, MARCH 2014**
ప్రధాన సంపాదకీయ కార్యాలయం & వ్యాపార ప్రకటనలు, ప్రచురణ కార్యాలయం: ఢిల్లీ ప్రెస్ భవన్ , ఇ-3, జండేవాలా స్టేట్, రాణి ఝాన్సీ రోడ్, న్యూ ఢిల్లీ - 110055. ఫోన్ : 23529557 - 62, ఫ్యాక్స్ : 011 - 23625020
స్థానిక సంపాదకీయ కార్యాలయం : 122, చెనాయ్ ట్రేడ్ సెంటర్, 116, పార్క్‌లేన్, సికింద్రాబాద్ - 500 003.
ఫోన్ : 27896947, e-mail : hyd2_delhipre@ sanchernet.in
ఢిల్లీ ప్రెస్ పత్ర ప్రకాశన్ ప్రైవేట్ లిమిడెట్ తరఫున ముద్రణ, ప్రచురణకర్త పరేష్ నాథ్ ద్వారా ఢిల్లీ ప్రెస్ సమాచార్ పత్ర ప్రై. లిమిటెడ్ ఎ-36, సాహిబాబాద్, ఘజియాబాద్, ఢిల్లీ ప్రెస్ ఇ-3, జండేవాలా స్టేట్, న్యూఢిల్లీలో ముద్రణ, ఇ-3, జండేవాలా స్టేట్, న్యూఢిల్లీలోనూ ప్రచురింపబడుతోంది.

చంపక్‌లో ప్రచురింపబడే కథలు, ఇంకా ఇతర రచనలలోని వ్యక్తుల పేర్లు, ప్రదేశాలు, సంఘటనలు, సంస్థలు కేవలం కల్పితాలు మాత్రమే. ఎవరినీ ఉద్దేశించినవి కావు. చంపక్‌కు పంపే రచనలు హైదరాబాద్ ఆఫీసుకు మాత్రమే పంపాలి. చంపక్‌లో ప్రచురణార్థం రచనలు పంపే వారు తగినన్ని స్టాంప్‌లు అంటించిన సొంత చిరునామా గల కవరు తప్పనిసరిగా జతపరచాలి. లేనిపక్షంలో ప్రచురణకు స్వీకరించినవి తిప్పి పంపడం సాధ్యం కాదు. ఇలాంటి రచనలను జాగ్రత్త చేయడంలోనూ, తిప్పి పంపే విషయంలోనూ ఢిల్లీ ప్రెస్ బాధ్యత వహించదు. ఢిల్లీ ప్రెస్ పత్ర ప్రకాశన్ ప్రై. లి. అనుమతి లేనిదే ఇందులో ప్రచురించబడిన రచనలను, బొమ్మలను ఏవిధంగానూ ఉపయోగించడానికి వీలు లేదు. 'చీకూ' శీర్షిక భారత ప్రభుత్వంచే రిజిష్టరు చేయబడింది.

***Editor, Publisher and Printer : PARESH NATH***
Printed at Delhi Press Samachar Patra PTE Ltd., A-36, Sahibabad, Ghaziabad And Delhi Press, E-3, Jhandewala Estate, New Delhi - 110055 And published on behalf of Delhi Press Patra Prakashan PTE Ltd., E-3, Jhandewala Estate, New Delhi - 110055.
www. facebook.com/ChampakMagazine

ధర : కాపీ ఒకటి రూ.20/-లు
సంవత్సర చందా : 192 రూపాయలు,
2 సంవత్సరాలకు : 360 రూపాయలు,
3 సంవత్సరాలకు : 504 రూపాయలు

COPY RIGHT NOTE : THIS COPY IS SOLD ON THE CONDITION THAT JURISDICTION FOR ALL DISPUTES CONCERNING SALE, SUBSCRIPTION AND PUBLISHED MATTER WILL BE IN COURTS/FORUMS/TRIBUNALS AT DELHI



# అసలైన హెూలీ

కథ ● వివేక్ చక్రవర్తి

చున్మున్, చూంచూం ఎలుకలు ఇద్దరూ దగ్గరి స్నేహితులు. వారు చంపకవనం చివర ఉండే ఒక ఇంట్లో ఉంటున్నారు. వారి ఇల్లు వనానికి చివర ఉండేది కాబట్టి సమీపంలో మరే ఇతర ఇళ్లు ఉండేవి కావు. వారి స్నేహితులందరి ఇళ్లు వనం మధ్యలోనే ఉండేవి.

హెూలీ పండుగ రావడానికి కేవలం కొన్ని రోజులే మిగిలాయి. అందుకే చున్మున్, చూంచూం ఉత్సాహంగా తమ ఇంటిని శుభ్రం చేసుకోవడంలో మునిగిపోయారు.

'చూంచూం నా పని దాదాపుగా పూర్తయిపోయింది. నీ పని ఇంకా ఎంత మిగిలి ఉంది?' చున్మున్ నేలపై ఊడుస్తూ అడిగింది.

'నా పని కూడా అయిపోవచ్చింది. ఇదొక్క సెల్ఫ్ మిగిలింది' చూంచూం చీపురు తీసుకుని స్టూలుపై ఎక్కుతూ చెప్పాడు.



‘సరే త్వరగా కానివ్వు. ఈ పని అయిపోగానే హోలీ కోసం ఏర్పాట్లు గురించి ఆలోచిద్దాం’

‘సరే’ అంటూ చూంచూం స్టూలుపైకి ఎక్కాడు.

ఇద్దరూ గబగబ తమ పనులు పూర్తి చేస్తున్నారు.

ఇంతలో చూంచూం త్వరత్వరగా పని చేస్తూ కాలు జారి స్టూలుపై నుంచి కింద పడ్డాడు.

‘చూంచూం, ఏమీ కాలేదు కదా?’ చూంచూం కింద పడడం చూసి చున్‌మున్ దగ్గరికి వచ్చి అడిగాడు.

‘చున్‌మున్... నేను నిలబడలేకపోతున్నాను’ చూంచూం మూలుగుతూ చెప్పాడు.

‘ఓహో, ఆగు డాక్టర్ దగ్గరికి తీసుకెళతాను’ అని చెప్పి చూంచూం ఎముకల డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్లాడు.

‘ఇతనికి రెండు కాళ్లకూ ఫ్రాక్చర్ అయ్యింది. రెండు నెలల వరకు బెడ్ మీద నుంచి లేవలేడు’ ఎక్స్‌రే రిపోర్టు చూశాక డాక్టర్ చెప్పాడు. చూంచూం ప్లాస్టర్ వేశాడు.

ఆ తర్వాత చున్‌మున్ చూంచూంను ఇంటికి తీసుకెళ్లాడు.

‘ఏంటి ఇలా అయ్యింది చున్‌మున్? ఇప్పుడు మనం హోలీ ఎలా జరుపుకోగలం?’ చూంచూం బాధగా అన్నాడు.

‘ఏం ఫర్వాలేదు చూంచూం, పండుగ మనం తర్వాత జరుపుకుందాం. ముందు నువ్వు బాగవ్వాలి’ చున్‌మున్ ఊరటగా చెప్పి, చూంచూంకు మందులు ఇస్తున్నాడు.

చున్‌మున్ రోజూ సరైన సమయానికి మందులు ఇస్తూ, అతని ఆహారపానీయాలపై శ్రద్ధ చూపుతున్నాడు.

ఇలా కొన్ని రోజులు గడిచిపోయాయి. ఆఖరుకు హోలీ రోజు కూడా వచ్చేసింది.

చూంచూం, ఉదయం నుంచే నిరుత్సాహంగా ఉన్నాడు. పోయిన సంవత్సరం తాను, చున్‌మున్, ఇతర స్నేహితులు కలసి ఎలా సందడిగా హోలీ జరుపుకున్నారో అతనికి పదే పదే గుర్తొస్తోంది.

ఇప్పుడు చూంచూం ఈ విషయాలన్నీ ఆలోచిస్తూ ఉండగానే చున్‌మున్ అక్కడికి వచ్చేశాడు.

‘చూంచూం, ఇవిగో మందులు వేసుకో’

‘చున్‌మున్ ఇవాళ హోలీ. నువ్వు నా కోసం నీ హోలీని ఎందుకు వదులుకుంటున్నావు. నువ్వు వెళ్లి మిగిలిన స్నేహితులతో కలసి హోలీ ఆడు’ చూంచూం మందులు తీసుకుంటూ చెప్పాడు.

‘నువ్వేం మాట్లాడుతున్నావు చూంచూం! నిన్ను ఈ పరిస్థితిలో వదిలేసి నేను ఎలా హోలీ ఆడగలను?’

‘నేను బాగానే ఉన్నాను చున్‌మున్. నువ్వు నాకు మందులు ఇచ్చేశావు కదా, ఇక చాలాసేపటి వరకు నాకు ఏ వస్తువూ అవసరం లేదు. నువ్వెళ్లి హోలీ

ఆడొచ్చు. నా కారణంగా నువ్వు నీ హోలీ సంబరం ఎందుకు వదులుకుంటావు?'

'చూంచూం, హోలీ నేను వచ్చే సంవత్సరం కూడా ఆడగలను. కానీ నేను వెళ్లిపోతే నీకు ఏదైనా వస్తువు అవసరమైనా లేక ఏమైనా ఇబ్బంది కలిగినా ఎలా? మనమిద్దరం ఎప్పుడూ ఇతర స్నేహితులతో కలసి హోలీ ఆడేవాళ్లం. ఈ సంవత్సరం నువ్వు హోలీ ఆడట్లేదంటే నేను కూడా ఆడను. నేను నిన్ను ఒంటరిగా వదిలేసి వెళ్లలేను' అని చున్‌మున్ చెప్పడంతో చూంచూం కళ్లలో నీళ్లు వచ్చాయి. తన కారణంగా చున్‌మున్ కూడా హోలీ ఆడలేకపోతున్నాడని అతడు బాధపడుతున్నాడు.

స్నేహితులు ఇద్దరూ కూర్చుని టీవీ చూస్తున్నారు. అప్పుడు ఎవరో ఇంటి తలుపు కొట్టారు.

'ఇప్పుడు అందరూ హోలీ ఆడుకుంటున్నారు. ఈ సమయంలో ఎవరు వచ్చారు?' అనుకుంటూ చున్‌మున్ తలుపు తెరిచాడు.

'హోలీ ఓయ్' తలుపు తెరవగానే పింటూ కోతి రంగులతో తన స్నేహితులందరిని తీసుకురావడం చూసి చున్‌మున్, చూంచూం ఆశ్చర్యపోయారు.

'అరే, మీరంతా ఇక్కడికి ఎలా?' చూంచూం ఆశ్చర్యంగా అడిగాడు.

'నీకు గాయమైందని, హోలీ ఆడలేవని తెలియడంతో మేమంతా మీ ఇంటికే వచ్చేశాం. మనమంతా ప్రతి సంవత్సరం కలిసే హోలీ ఆడేవాళ్లం. కాబట్టి ఈసారి నిన్ను ఎలా మరిచిపోగలం?' చూంచూంకు చిటికెడు ఎర్ర రంగును రుద్దుతూ అన్నాడు గప్పూ ఏనుగు.

'చూడు చూంచూం, కేవలం నాకే కాదు, ఇదిగో మిగిలిన స్నేహితులందరికీ నీ గురించి బాధ ఉంది. అందుకే హోలీ ఆడడానికి ఇక్కడికే వచ్చేశారు. మనం హోలీ ఆడితే అంతా కలిసే ఆడుదాం. లేదంటే నేను కూడా ఆడనని ముందే చెప్పాను కదా' చున్‌మున్ కూడా కొంచెం రంగు చూంచూం మొహానికి రాస్తూ మెల్లగా అనడంతో చూంచూం కళ్లు తుడుచుకుంటూ తల ఊపాడు.

ఇప్పుడు కూడా చూంచూం కళ్లలో నీళ్లు వచ్చాయి. కానీ ఈసారి ఈ కన్నీళ్లు సంతోషంతో పొంగుకొచ్చినవే కానీ బాధతో కూడినవి కాదు. ●






These books have been designed, developed and printed in our own unit keeping in view to produce high quality products at competitive price globally
Export to USA , Africa, Pakistan, Nepal, Caribbean, etc.

A-36, Site-IV, Industrial Area, Sahibabad-201010, U.P. (India)

Ph.: +91-120-4129326, 3232980, Fax: +91-120-2895337

email: mybook@vishvbook.com, mudit@delhipress.net | Visit us at: www.vishvbook.com

# సహాయం చేయండి

ఆదిత్య తన 12 క్రేయాన్లను గదిలో పోగొట్టుకున్నాడు. అతని గది చిందరవందరగా ఉంది. వాటిని వెతకడంలో అతనికి సహాయం చేయండి. వాటిని మీరు వెతకండి. వాటి చుట్టూ వృత్తాలు గీయండి.



జవాబు చివరి పేజీలో



# మీ ప్రశ్నలకు మేనకా ఆంటీ జవాబులు

మేనకా ఆంటీకి జంతువులన్నా, పక్షులన్నా చాలా ప్రేమ. ఇప్పుడు మీ ప్రశ్నలకు మేనకా ఆంటీ సమాధానాలు చెబుతారు. పక్షులకు, జంతువులకు ఆహారం ఎలా తినిపించాలి? వాటిని ఎలా ప్రేమించాలి? వాటి సంరక్షణ ఎలా చేయాలి? మొదలైన విషయాలు చెబుతారు. ఆమె ఒక పార్లమెంటేరియనే కాదు, గొప్ప పర్యావరణ నిపుణురాలు కూడా!



ప్ర : ఒక జంతు సంరక్షణ సమితి పాములు పట్టే వ్యక్తిని నియమించుకుంది. అతడు అన్ని ఇళ్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు జవాబిస్తూ, పాములను రక్షిస్తూ ఉండేవాడు. అయితే నేను అతడు చూపిన ఫోటోల్లో చూస్తే కెమేరాలో కనిపించేందుకు అతడు పామును సాగదీసి పట్టుకుంటాడు. దానితో పాముకు హాని కలగదా?

– రాజుల్, 10 సంవత్సరాలు, సత్నా.

డియర్ రాజుల్,

పాము చాలా సున్నితమైన జీవి. అదేమీ ఆటాడే తాడు కాదు. దీని శరీరంలో కూడా వెన్ను, ఎముకలు, ఇతర అవయవాలూ ఉంటాయి. దీన్ని సాగదీసి పట్టుకున్నప్పుడు వెన్ను ఎముకలు విరిగిపోతాయి. ఇవి ఒక క్రమంలో ఉండాలి. కానీ విరిగితే కొన్ని వారాలకే చనిపోతుంది. చాలా సందర్భాల్లో పట్టుకునే వాళ్ల ఫోటోల్లో తమ ఫోజు చూపించేందుకు పామును సాగదీసి పట్టుకుంటారు. వారిని అలా చేయవద్దని సూచిస్తుంటాం.

పామును అన్ని సమస్యల నుంచి కాపాడిన తర్వాత దానికి హాని కలిగించడం చాలా ఆందోళన కలిగించే విషయం. పాము చర్మం కూడా చాలా సున్నితమైనది. గోరుతో కూడా దీనికి చాలా హాని కలుగుతుంది. అందుకే వీటిని పట్టి సాగదీయడం మంచిది కాదు.

ప్ర : నేను కీటకాలకు ఎలా సహాయ పడగలను?

– ఎండీ, 9 సంవత్సరాలు, న్యూఢిల్లీ.



డియర్ ఎండీ,

సేంద్రీయ (కార్బోనిక్) పదార్థాలు ఆహారంగా తీసుకుని సేంద్రీయ వ్యవసాయం చేసే రైతులకు సహాయపడవచ్చు. కీటక నాశకాలు, రసాయన మందులువాడి పండించే పదార్థాలు తినకండి. వానపాములను పెంచి తిరిగి మట్టిలో వదిలిపెట్టండి. సీతాకోకచిలుకలు, తేనెటీగలను ఆకర్షించే పూలమొక్కలను నాటితే పాకుడు పురుగులకు ఆహారం కూడా లభిస్తుంది. ఒకవేళ మీకు సొంత గార్డెన్ లేకపోతే పూలచెట్లకు దగ్గర్లోని పార్కులో లేదా స్నేహితుల ఇళ్లలో నాటుకోండి. కుండీల్లో కూడా ఇలాంటి మొక్కలు నాటుకోవచ్చు. మీ స్కూల్లో సేంద్రీయ పంటల గురించి వివరించండి. మీ స్కూలు అధికారులు, ఉపాధ్యాయులకు చెప్పి ప్రతి నెలా సేంద్రియ వ్యవసాయం మేళా ఏర్పాటు చేస్తే అంత ధాన్యం, కూరగాయలు అక్కడి నుంచి కొనుగోలు చేయగల్గుతారు.



ప్ర : నా స్నేహితుడి దగ్గర ఒక కుక్క ఉంది. దాని ప్రవర్తన నాలుగేళ్ల దాకా బాగుండేది. కానీ ఇప్పుడు చిరాకుగా, ప్రమాదకరంగా మారిపోయింది. బాగా మొరుగుతూ ఉంటుంది. అతడు దాన్ని బయట వదిలేసి రావాలని లేదా చంపేయాలని అనుకుంటున్నాడు. సమస్యకు ఇదే పరిష్కారమా?

– దీపక్, 12 సంవత్సరాలు, కాన్పూర్.

డియర్ దీపక్,

ప్రజల నుంచి వచ్చే వివిధ ఉత్తరాలతో నేను గమనించిన ప్రకారం, వారు బాగా ప్రవర్తించే పెంపుడు జంతువులనూ శిక్షిస్తుంటారు. ఇంటి బయట వదిలేస్తుంటారు. అంతేగాదు వాటిని చంపేస్తారు. ఎందుకంటే అవి ఆ తర్వాత పిచ్చిగా ప్రవర్తిస్తాయి. ఏ జంతువైనా హఠాత్తుగా ఇబ్బందికరంగా ప్రవర్తించదు. దీనికి కారణాలు తప్పకుండా ఉంటాయి.

పెంపుడు జంతువుల గురించి, పక్షుల గురించి ఏవైనా ప్రశ్నలు అడగాలనుకుంటే మీ ప్రశ్నలను మాకు రాసి పంపండి. ప్రశ్నలన్నింటికీ మేనకా ఆంటీ జవాబులిస్తారు.

writetochampak@delhipress.in
www.facebook.com/ChampakMagazine

# గ్రీన్ లైఫ్ బ్యాంకులో డమరూ

కథ ● శివేష్ శ్రీవాస్తవ్





# దీపూ హోలీ వేడుక

కథ ● ప్రసన్న వెంకటేష్

హోలీ రాబోతోంది. దీపూ చాలా సంతోషంగా ఉన్నాడు. ఈసారి భారీ స్థాయిలో స్నేహితులతో కలిసి హోలీ ఆడాలని అనుకున్నాడు. నీళ్లలో రంగు కలిపి ఆడడం అతనికి చాలా ఇష్టం. హోలీ రోజు దినమంతా నీళ్లతో ఆడినా అతనికి తిట్లు పడవు. ప్రతి సంవత్సరం హోలీ ఆడిన తర్వాత





కాలనీలో వేడి వేడి సమోసాలు, జిలేబీలు పంచేవారు. అవి తినడానికి కూడా దీపూ చాలా ఇష్టపడేవాడు.

ఇప్పుడు హోలీకి మరొక్క రోజే ఉంది. దీపూ ప్యాకెట్ మనీతో ఒక సిరెంజి కూడా కొన్నాడు. అందులోని నీళ్లు ఒకేసారి ముగ్గురు స్నేహితులను తడిపేయగలవని అతని నమ్మకం.

ఆరోజు స్కూలుకు వెళ్లేటప్పుడు పోయిన సంవత్సరం హోలీ నాటి ఆనందకరమైన సంఘటనలను స్నేహితులకు వివరిస్తున్నాడు. 'మమ్మీ హోలీ రోజు మధ్యాహ్నం తలుపు తీయగానే నేను బయట ఎదురుగా నిల్చున్నాను. కానీ మమ్మీ నన్ను ఏమాత్రం గుర్తించలేకపోయింది. నా ముఖం రంగులతో పూర్తిగా కప్పేసి ఉంది'

'అప్పుడు 'హోలీ రే... హోలీ' అని నేను పాట మొదలుపెట్టాక మమ్మీ నన్ను లోపలికి అనుమతించింది' అని చెప్పాడు దీపూ.

స్నేహితులంతా అతని మాటలు విని హాయిగా నవ్వుకున్నారు.

స్కూలు నుంచి వచ్చాక దీపూ మరుసటి రోజు హోలీ ఆట కోసం ఏర్పాట్లు చేస్తుండగా ఫోన్ మోగింది. వాళ్ల మమ్మీ కిచెన్‌లో బిజీగా ఉంది. అందుకే దీపూ వచ్చి ఫోన్ తీసి మాట్లాడాడు. ఆ కాల్ ఊరి దగ్గరి నుంచి వాళ్ల బాబాయ్ చేశారు. 'బాబూ.... దీపూ, అమ్మమ్మ ఆరోగ్యం ఏమీ బాగా లేదు. మేము ఆమెను ఆసుపత్రికి తీసుకెళుతున్నాం. ఈ విషయం మమ్మీకి చెప్పు. రాత్రికి మళ్లీ ఫోన్ చేస్తాం' అన్నారు.

దీపూ నానమ్మకు ఆస్తమా సమస్య ఉండేది. చలికాలంలో అది కొంచెం ఎక్కువవుతుంది. దీదీ వాళ్ల మమ్మీ అమ్మమ్మ అనారోగ్యం గురించి తెలుసుకుని కంగారు పడింది. దీపూ నానమ్మను బాగా ఇష్టపడేవాడు. అందుకే ఆమె త్వరగా కోలుకోవాలని కోరుకున్నాడు.

దీపూ స్నేహితులతో ఆడుకుని ఇంటికి వచ్చాక ఈలోగా వాళ్ల నాన్న కూడా ఆఫీసు నుంచి వచ్చేశారు. దీపూ డ్రెస్సు మార్చుకుని నిశ్శబ్దంగా తన గదివైపు నడిచాడు. దీపూ వాళ్ల మమ్మీ వాళ్ల డాడీతో మాట్లాడుతోంది.

'నేను అమ్మను చూడడానికి ఊరికెళ్లాల్సి వస్తుంది. వెళ్లేటప్పుడు దీపూను కూడా తీసుకెళతాను. అమ్మ అతణ్ని పోయినసారి కూడా చూడాలనుకుంది. కానీ అప్పుడు వాడికి పరీక్షలు ఉండడం వల్ల కుదర్లేదు' అనడం దీపూ విన్నాడు.

ఇది విన్న తర్వాత దీపూలో బాధ మొదలైంది. 'ఒకవేళ తాను ఊరికెళితే స్నేహితులతో కలసి హోలీ ఆడడం ఎలా? ఓహో, మమ్మీ నన్ను ఎందుకు అనవసరంగా ఇబ్బందులో పడేస్తున్నారు?' అనుకుంటూ నిద్రపోయాడు.

ఉదయం లేవగానే దీపూ వాళ్ల మమ్మీ 'దీపూ, త్వరగా తయారవ్వు. మనం అమ్మమ్మను చూడడానికి ఊరికి వెళుతున్నాం. రెండు రోజుల వరకు స్కూలుకు రావడం లేదని టీచర్‌కు చెప్పాల్సిందిగా మీ స్నేహితులకు తెలియజెప్పు' అంది.

అందుకు దీపూ 'అయితే మమ్మీ, నా హోలీ సంగతి ఏమిటి? రేపు కాకుండా ఆ తర్వాత వెళ్లకూడదా?' అన్నాడు.

'లేదు, మనము ఈ రోజే వెళ్లాలి. ఇప్పుడు నువ్వు హోలీ గురించి మరిచిపో. నిన్ను చూడాలని అమ్మమ్మ చాలా ఆందోళనగా ఉన్నారు. కావాలంటే హోలీ సిరెంజి వెంట తీసుకొచ్చుకో' అంది వాళ్లమ్మ.

దీపూ కళ్లలో నీళ్లు వచ్చాయి. అతడు రంగుల ప్యాకెట్లు, సిరెంజిని దిగాలుగా చూశాడు. ఇప్పుడు ప్రతి వస్తువూ అతనికి వృధాగా అనిపిస్తున్నాయి. అతని స్నేహితులంతా హోలీ ఆనందాన్ని ఆస్వాదిస్తారు. కానీ తాను ఊరికెళుతున్నాడు. ఊరిలో తనతో ఆడగలిగే వ్యక్తులు ఎవరూ లేరు.

దీపూ గట్టిగా కేకపెట్టి ఏడుస్తున్నాడు.






'వద్దమ్మా... నేను మీతో రాలేను. మీరే వెళ్లండి. నేను ఇక్కడ స్నేహితులతో హోలీ ఆడుకుంటాను. ప్లీజ్ నన్ను మీ వెంట తీసుకెళ్లొద్దు' అంటున్నాడు.

'దీపూ త్వరగా లే, నీ స్నేహితులంతా వచ్చారు. వాళ్లు నీతో హోలీ ఆడాలని నిన్ను కిందికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారు. నువ్వు కలలో 'హోలీ హోలీ' అని కలవరిస్తున్నావు ఎందుకు? హోలీ వచ్చేసింది. అందుకే పాత బట్టలు వేసుకుని రంగులు, సిరెంజి వగైరా తీసుకుని త్వరగా బయటికి వెళ్లు' అంది దీపూ వాళ్లమ్మ.

అమ్మ మాటలు విని అతడు లేచి కూర్చున్నాడు. కళ్లు నులుముకుంటూ 'ఓహో, ఇదంతా కలన్నమాట' అనుకున్నాడు.

దీపూ తన మమ్మీని చూసి 'అయితే అమ్మమ్మకు ఎలా ఉంది మమ్మీ?' అనగానే ఆమె దీపూని దగ్గరికి తీసుకుని 'రాత్రి మీ బాబాయి ఫోన్ చేసి అమ్మమ్మకు నయమైందని, ఇంటికి తీసుకు వచ్చారని చెప్పారు. నువ్వు నిద్రపోయావు, అందుకే నేను లేపలేదు. ఇప్పుడు త్వరగా లేచి, స్నేహితులతో హోలీ ఆడుకో' అని చెప్పి అతని బుగ్గలకు రంగులు పూస్తూ 'హ్యాపీ హోలీ దీపూ బాబూ' అని చెప్పింది వాళ్లమ్మ. ●

# అందమైన రంగులు నింపండి






హెలెన్ కెల్లర్




ఫ్రీడా కహ్లో




ఫ్రీడా కహ్లో చిత్రం 'ది ట్రూ ఫ్రీడాజ్'

# వైకల్యంపై విజయం

● జి.ఎల్. మాంటియా

ప్రపంచంలో చాలామంది ఏదో ఒక రకమైన వైకల్యంతో జీవితం సాగిస్తున్నారు. ఈ వికలాంగులు మాత్రం తమ కోసం సొంతంగానే మార్గం వెతుక్కున్నారు. వైకల్యంపై విజయం సాధించిన వీరు వికలాంగులకే కాకుండా ఇతరులకు కూడా ఎంతో ప్రేరణగా నిలుస్తున్నారు. వీరు తమ దృఢ సంకల్పం, బలమైన కోరిక, ఏదైనా సాధించాలన్న తపనతో విజయాన్ని పొందారు.

**హెలెన్ కెల్లర్** (1880-1968) : ఈమె ఒక అమెరికన్ రచయిత్రి, రాజకీయ కార్యకర్త, వాఖ్యాత కూడా. 18 నెలలు ఒక రోగం బారినపడడంతో ఈమెకు అంధత్వం, వినికిడి లోపం, బధిరత్వం వచ్చేసింది. కానీ ఈమె టీచర్ ఏనీ సులీవాన్ ఈమెకు పలకడం, మాట్లాడడం నేర్పించారు.

ఈమె 12 పుస్తకాలు రాశారు. అవి ప్రచురితమయ్యాయి. ఎన్నో వ్యాసాలు కూడా రాశారు. ఈమె మహిళల హక్కులు, శ్రామిక హక్కులు, సామాజిక వాదం లాంటి ఎన్నో పోరాటాలు నడిపించారు.

'నేను ఒంటరిగా అన్నీ చేయలేను. కానీ ఎంతో కొంత చేయగలను. నేను అంతా చేయలేను. కాబట్టే నేను చేయగలిగే దానికి ఎన్నడూ కాదనను' అని అంటారు హెలెన్.

**ఫ్రీడా కహ్లో** (1907-1954) : ఈమె ఒక మెక్సికన్ చిత్రకారిణి. 6 ఏళ్ల వయసులోనే ఈమెకు పోలియో వచ్చింది. 18 ఏళ్ల వయసులో ఒక ప్రమాదం జరిగి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆమె వెన్ను, కుడి కాలుకు 32 ఆపరేషన్లు అయ్యాయి. ఈమె ఇక పూర్తిగా కోలుకోలేకపోయారు. అయినా ఏనాడూ ఓటమిని అంగీకరించలేదు. ఈమె కళాకృతుల్లో ఆ భావాలు స్పష్టంగా కనిపిస్తుంటాయి. ఎన్నడూ దుఃఖం ముఖంపై ప్రదర్శించని ఫ్రీడా నిత్యం కళలతో మమేకమై ఉంటుంది.

'నేను రోగిని కాదు. నాకు వైకల్యం ఉంది. కానీ నేను పెయింటింగ్స్ వేయగలిగేంత కాలం సంతోషంగా జీవించగలను' అనేవారామె.

**నిక్ ఉజ్‌కిక్** (పుట్టింది 1982) : ఈయన ఆస్ట్రేలియాలో జన్మించిన ఒక అంతర్జాతీయ వ్యక్తిత్వ వికాస శిక్షకుడు. పుట్టుకతోనే 'ట్రేట్రా అమేలియా సిండ్రోమ్'తో ఈయనకు కాళ్లు, చేతులు ఏర్పడలేదు. 17 ఏళ్ల వయసులో తన పరిస్థితి నుంచి బయటపడ్డారు.



నిక్ ఉజ్‌కిక్



స్టీఫెన్ హాకింగ్

'లైఫ్ విత్‌వుట్ లింబ్' పేరుతో ఒక ప్రభుత్వేతర సంస్థను ప్రారంభించి యుక్త వయసు పిల్లల సమస్యలపై కృషి చేస్తున్నారు. ఇప్పటిదాకా 5 ఖండాల్లో 24కి పైగా దేశాల్లో 3 లక్షలకు పైగా ప్రజల ముందు ప్రసంగించారు.

'ఒకవేళ నేను విఫలమైతే మరోసారి ప్రయత్నిస్తాను. మీరు ఫెయిలైతే మళ్లీ ప్రయత్నిస్తుంటారా? మనం ఊహించిన దానికంటే ఎక్కువగా మన ఆత్మ కఠినమైన పరిస్థితులను ఎదుర్కోగలదు. క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కొంటారనేది మీపైనే ఆధారపడి ఉంటుంది. కష్టంగా పరిష్కరించుకోవాలని అనుకోవడం లేదు కదా?' అని అంటున్నారు నిక్.

**సుధా చంద్రన్** (పుట్టింది 1964) : ఈమె ఒక భరత నాట్య కళాకారిణి. భారతీయ సినిమా, టెలివిజన్‌లలో నటిస్తుంటారు. 1981లో ఇన్‌ఫెక్షన్ కారణంగా ఈమె పాదాల్లో ఒకటి తొలగించారు. ఓటమిని అంగీకరించడానికి బదులు ఈమె కృత్రిమ పాదంతో నృత్యం చేయడం నేర్చుకుని అందరి అభిమాన నటిగా పేరొందారు.



సుధా చంద్రన్

'నాకు ఎప్పుడూ నా వైఫల్యం నుంచే ప్రేరణ లభిస్తుంది' అని అంటారు సుధా.

**స్టీఫెన్ హాకింగ్** (పుట్టింది 1942) : ఈయన సుప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త, సుపరిచితులు. 21 ఏళ్ల వయసులో ఈయన 'మోటార్ న్యూరాన్' రోగం బారినపడ్డారు. ఈ రోగంతో ఈయన కండరాలు బలహీనమవుతూ వచ్చాయి. ఈయనకు శరీరంపై స్వీయ నియంత్రణ ఉండేది కాదు. 1980 నుంచి ఒక వీల్‌చైర్‌కు పరిమితమయ్యారు. ఇప్పుడు ఈయన అసలు కదలలేడు. కంప్యూటర్ లేకుండా మాట్లాడలేరు. కానీ ఇప్పటికీ కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయంలో గణితంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఈయన భౌతిక శాస్త్రం, బ్రహ్మాండాన్ని తెలుసుకునే విషయంపై పరిశోధనలు సాగిస్తున్నారు.

'నిస్సందేహంగా నా వైకల్యంతో సహాయం అవసరమవుతుంటుంది. కానీ ఎప్పుడూ ఈ పరిస్థితిని అధిగమించేందుకు నేను ప్రయత్నిస్తుంటాను. వీలైనంత బాగా జీవితాన్ని గడిపేందుకు ప్రయత్నిస్తుంటాను. నేను అంటార్కిటికా నుంచి శూన్య గురుత్వాకర్షణ దాకా ప్రపంచాన్ని చూశాను' అంటారు హాకింగ్.

**ప్రపంచ వ్యాప్తంగా వైకల్యంపై చైతన్యం పెరుగుతోంది. వికలాంగులు ఎన్నో సాధించారు. ఇంకా సాధిస్తూ ఉన్నారు. మనం కూడా వికలాంగులతో కలిసిమెలిసి ఉండాలి. సమాజంలో ఉంటూ వీరిని ఎప్పటికీ ఒంటరికానివ్వకూడదు.**



చీకూ
చిత్ర కథ ● దాసు
చీకూ ఫ్రెండ్స్ అంతా కలిసిహోలీ ఆడుతున్నారు.
మనందరం ఏనుగు దాదాపై రంగులు చల్లుదాం.
సరే, పద.
అందరూ ఏనుగు దాదా దగ్గరికి వచ్చారు.
హోలీ శుభాకాంక్షలు ఏనుగు దాదా.
ఏనుగు దాదా సిద్ధంగా ఉన్నాడు. అతను అందరినీ రంగులతో తడిపేశాడు.
అరే, మనం ఏనుగు దాదాపై రంగులు చల్లుదామని వస్తే, తనే మనందర్నీ రంగులతో తడిపేశాడు.
ఇక పదండి. నేను కూడా మీతోపాటు తిరుగుతాను.
అందరూ నడవసాగారు. అక్కడ పొదల్లో ఒక నక్క దాక్కుని ఉంది.
ఈ గుంపులోంచి ఒకర్ని పట్టుకునే తీరాలి.
కోతిని పట్టుకున్నాను, ఇక పరిగెత్తాలి.
అరే, బిట్టూ ఎక్కడికి వెళ్లాడు?
ఇప్పటి వరకు ఇక్కడే ఉన్నాడు కదా!
ఈ పొదల దగ్గర్నుండే మాయమైపోయాడు.
పద, చూద్దాం.


ఇక్కడ నక్క పాదాల గుర్తులు కనిపిస్తున్నాయి.
నక్కే బిట్టూని తీసుకుని పారిపోయింది.
అందరూ అడుగుల గుర్తులు చూస్తూ ముందుకి కదిలారు.
ఇప్పుడు దీన్ని చక్కగా కడగాలి.
అటు చూడండి, నక్క బిట్టూను కడుగుతున్నాడు.
నేనిప్పుడే అతన్ని పట్టుకుంటాను.
ఏనుగు దాదా నక్కను పట్టుకున్నాను.
ఇక బిట్టూను వదిలెయ్.
వదిలేసాను, ఇక నన్ను వదిలెయ్.
నీ ముఖం నల్లగా చేసే నిన్ను వదులుతాను.
అందరూ కలసి నక్క ముఖాన్ని నల్లగా చేసి వదిలేశారు.

## 'చంపక్ క్రియేటివ్ చైల్డ్ కాంటెస్ట్'
## సీజన్-6 ఫలితాలను సగర్వంగా ప్రకటిస్తోంది



సంచితా కుమారి, 12 సంవత్సరాలు,
సెయింట్ జోసెఫ్ హైస్కూల్, పట్నా.



అర్పితా పాండా, 10 సంవత్సరాలు,
డీఏవీ పబ్లిక్ స్కూల్, యూనిట్-8, భువనేశ్వర్.

నా పుట్టినరోజు కేకు చాలా రుచికరంగా ఉంది. ఇది ఎరుపు, ఆకుపచ్చ, నీలం రంగుల బటర్‌స్కాచ్‌తో తయారైంది. నేను, అమ్మ నాన్నలు కూడా ఎంతో సంతోషించాం. నాకు చాలా బహుమతులు వచ్చాయి. నేను చాలా ఫోటోలు కూడా తీశాను. మా నాన్న నాకు కానుకగా ఒక కెమెరా ఇచ్చారు. ఇది నా స్నేహితులకూ ఎంతో నచ్చింది. ఇదే నాకు అన్నింటికంటే మంచి బర్త్‌డే వేడుక.

మంటో నంద కిషోర్, 11 సంవత్సరాలు,
తారాబేన్ మాస్టర్ ఇంగ్లీష్ సెకండరీ స్కూల్, ముంబై.



శ్రీ లగ్న దాస్, 12 సంవత్సరాలు,
డీవీ పబ్లిక్ స్కూల్, కటక్.

నేను టూత్‌పేస్టుతో నోరు శుభ్రం చేసుకుంటాను. నా దంతాలు నాకు మంచి స్నేహితులు. నేను ఉదయం ఒకసారి రాత్రి, ఒకసారి పడుకునే ముందు నోరు కడుక్కుంటాను. ఇప్పుడు దంతాలు సురక్షితంగా ఉన్నాయి. అందుకే నేను ఎలాంటి భయం లేకుండా చాక్లెట్స్, ఐస్‌క్రీమ్ తింటాను. అందరూ పెప్సోడెంట్‌తో దంతాలు శుభ్రం చేసుకోవాలి. అప్పుడే వారి దంతాలు క్రిముల నుంచి రక్షణ పొందుతాయి.

పరీ మహతో, 8 సంవత్సరాలు,
వి.ఎస్.ఎన్.ఎమ్. హిందీ స్కూల్, జుగ్‌సలాయి, జమ్‌షెడ్‌పూర్.



గ్రీన్ హౌస్ ప్రభావం కారణంగా గ్లోబల్ వార్మింగ్ పెరుగుతూ ఉంది. గ్రీన్ హౌస్ ప్రభావం, గ్లోబల్ వార్మింగ్ 5 ప్రముఖ వాయువుల వల్ల ఏర్పడుతుంది. ఇవి కార్బన్‌డైఆక్సైడ్, మిథేన్, నైట్రోజన్ ఆక్సైడ్, క్లోరో ఫ్లోర్ కార్బన్, వాటర్ వేపర్ మొదలైనవి. గ్లోబల్ వార్మింగ్ కారణంగా వేడి పెరిగిపోతోంది. మంచు కరుగుతోంది. ఒకవేళ గ్లోబల్ వార్మింగ్‌ను అడ్డుకోకపోతే మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది.

రాఖీ కుమారి, 13 సంవత్సరాలు,
సౌత్ ఈస్ట్ రైల్వే హైస్కూల్, జమ్‌షెడ్‌పూర్.

నీలమ్ రాథోడ్, 14 సంవత్సరాలు,
ఆర్.బి. పబ్లిక్ స్కూల్, లక్నో.



హర్షసింగ్, 9 సంవత్సరాలు,
లిటిల్ ఏంజిల్స్ స్కూల్, ఇండోర్.

నేనొక కలగన్నాను. అందులో ఒక అద్దాల భవనం కనిపించింది. నా గదిలో వంకాయ రంగు గోడలున్నాయి. బయట ఒక పెద్ద గార్డెన్ ఉంది. అందులో చాలా రకాల పూలున్నాయి. చంద్రుని వెలుగు నేరుగా భవనంలోకి వస్తుంది. ఇదొక కల్పిత కథలా అనిపిస్తోంది. హఠాత్తుగా నేను నిద్రలేచాను. నిజంగా నా కల సాకారమైతే బాగుంటుంది. ఇల్లు కేవలం నాలుగు గోడలతో తయారవ్వదు. ఇంట్లో ఉండేవారి ప్రేమ, ఆప్యాయతల వల్లే ఇంటికి విలువ ఉంటుంది.

హర్షిత మోమాయా, 13 సంవత్సరాలు,
సెయింట్ జేవియర్స్ స్కూల్, ముంబై.



కృతికా బంజారా, 10 సంవత్సరాలు,
సన్మతి హయ్యర్ సెకండరీ స్కూల్, ఇండోర్.

మా స్కూల్లో 50 గదులున్నాయి. ఎల్‌కేజీ నుంచి ప్లస్‌టూ వరకు పిల్లలు చదువుకుంటున్నారు. మా స్కూల్లో 2 డిజిటల్ రూమ్‌లు, ఒక కంప్యూటర్ రూమ్ ఉన్నాయి. ఇక్కడ 55 మంది శిక్షకులు ఉన్నారు. మా స్కూల్ ప్రిన్సిపాల్ పేరు సుహాసినీ పట్నాయక్, వైస్ ప్రిన్సిపాల్ పేరు ప్రభాత్ మిశ్రా. మా స్కూల్‌లో ఒక అందమైన తోట ఉంది. అందులో గులాబీ, సూర్యముఖి, లిల్లీ వంటి పూలు ఉన్నాయి. స్కూల్లో ఒక లైబ్రరీ, అలాగే 4 ప్రయోగశాలలున్నాయి. 25 సంవత్సరాల యాత్రలో ఈ స్కూలు మరింత చక్కగా ఎదుగుతూ ముందుకు సాగుతోంది.

జ్యోతి మయిష్ మిశ్రా, 12 సంవత్సరాలు,
గైడెన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, భువనేశ్వర్.




శ్వేతా రాజ్,
8 సంవత్సరాలు,
బి.డి. పబ్లిక్ స్కూల్, పట్నా.



మధు శుక్లా, 10 సంవత్సరాలు,
హిందూ జ్ఞానపీఠ్ కాన్వెంట్ స్కూల్, నాగ్‌పూర్.

ఈ పోటీలో పాల్గొనే పాఠకులందరికీ 'చంపక్' తరఫున ధన్యవాదాలు. అలాగే విజేతలందరికీ బోలెడన్ని అభినందనలు. మరి కాగితాలు, రంగులు అందుకుని మీ ఊహా లోకంలో రంగులు నింపండి. ఇందులో పాలుపంచుకునేందుకు ఈ సంచికలో ఉన్న 'చంపక్ క్రియేటివ్ చైల్డ్ కాంటెస్ట్' ఫాం చూడండి.

ఈ నెలలో వైల్డ్ కార్డ్ ప్రవేశానికి అంశాలివి :

- పిల్లల పార్కు.
- ఒక కొత్త ప్రపంచం.
- నా దంతాలు ఎలాంటి క్రిములతోనైనా పోరాడగలవు. డిష్యుం... డిష్యుం...
- ఐస్‌క్రీం, చాకొలెట్స్ నాకు మంచి ఫ్రెండ్స్. ఎందుకంటే నా పళ్లు సురక్షితంగా ఉన్నాయి.
- ఐడియాల గురించి తల గోక్కోండి, పేల కోసం కాదు!

మీ రచనలను ఏ 4 సైజు కాగితంపై రాసి పంపించండి.



మా చిరునామా : చంపక్, ఢిల్లీ ప్రెస్, ఎ-4, శ్రీరాం ఇండస్ట్రియల్ ఎస్టేట్, వడాలా, ముంబై-400031.
ఇ-మెయిల్ : writetochampak@delhipress.in
ఫేస్‌బుక్‌లో : www.facebook.com/ChampakMagazine.

# ప్రకృతి వర్ణాలు

కవిత ● ప్రసన్న వెంకటేష్

రంగులతో నిండిన జీవితం,
అందమైన ప్రపంచం మనది,
వెలుగుతోన్న సూర్యుడు
బడలిక తీర్చే పిల్లగాలులు.

నీలాకాశంలో ఎగిరే పక్షులు,
పచ్చని గడ్డిపై ఎగిరే సీతాకోకచిలుకలు,
పసుపు పచ్చని టైలతో తిరిగే స్కూలు పిల్లలు,
పరస్పరం నవ్వుతూ, నవ్విస్తారు.

మంచుతో కప్పుకున్న పర్వతాలు, వయ్యారంగా ప్రవహించే సెలయేళ్లు,
సముద్రంలో ఈదే అందమైన చేపలు,
రంగు రంగుల రెక్కలతో ఎగిరే రామచిలుకలు, నెమళ్లు,
ప్రకృతి రంగులతో నలువైపులా వ్యాపించిన సంతోషాలు.



SONAL & SUMIT

If you have a flair for writing... love painting your imagination...

# You are the one!

Season 6

Pepsodent

presents

## CHAMPAK Creative Child Contest

in association with

AVON CYCLES
Cycling ka asli mazaa

A unique contest and the biggest-ever platform for showcasing your talents and creativity.
Over 1,00,000 children have already participated through more than 600 schools.

For more information keep checking your mail inbox

Zonal Finals at Delhi & Mumbai. March, 2014

Grand Finale at Delhi April, 2014




For more details, call : Subham - 09883008038, | Write to us at: E-3, Jhandewala Extn, Rani Jhansi Road, New Delhi-110 055.
Mail us at: uma.narayanan@delhipress.in, subham.chakraborty@delhipress.in For more details www.facebook.com/ChampakMagazine




# ఒకేలా కనిపించేవి వెతకండి

చీకూ, మీకూలు ఒకేలా కనిపించే 2 క్యాండీ జార్లు వెతుకుతున్నారు. వారికి సహాయం చేయండి.

జవాబు చివరి పేజీలో

# పాదాలు గుర్తించండి

ఇక్కడ ఉన్న చిత్రంలో పాదాలు తప్పుగా ఉన్నాయి. ఏ పాదం ఎవరిదో చెప్పగలరా?



జవాబు చివరి పేజీలో



# నిజమైన హోలీ రంగులు

కథ ● కేటీ బాగ్లీ

కేయాన్, అతని చెల్లెలు షాజ్‌నీన్ ఈ సంవత్సరం తాము ఫ్రెండ్స్‌తో కలసి హోలీ ఆడలేమని ఎంతో బాధపడుతున్నారు. నిజానికి వాళ్ల అమ్మా నాన్నలు అనారోగ్యంతో ఉన్న వారి ఫ్రెండ్‌ను చూడడానికి అహ్మదాబాద్ వెళ్లారు. దాంతో వాళ్లిద్దరినీ షీలా ఆంటీ ఇంట్లో ఉంచి వెళ్లారు. షీలా ఆంటీ చాలా సీరియస్‌గా ఉంటారని, ఆమెకు పిల్లలు రంగులతో ఆడడం నచ్చదని పిల్లలకు చెప్పి వెళ్లారు.

'ఎవరికి తెలుసు, వీటిలో ఎన్ని కెమికల్స్ కలిసాయో? వీటికి దూరంగా ఉండండి. మీ అమ్మా నాన్న కూడా ఇక్కడ లేరు. అందుకే నేను ఏ రిస్కూ తీసుకోలేను' అని షీలా ఆంటీ చెప్పింది.

హోలీ రోజు పొద్దున కేయాన్, షాజ్‌నీన్ ఎంతో విచారంగా కనిపించారు. వాళ్లు కిటికీలోంచి మిగతా పిల్లలు హోలీ ఆడడం చూస్తున్నారు. పిల్లల ముఖాలు రంగులతో గుర్తు పట్టలేకుండా ఉన్నాయి. ఎరుపు, ఆకుపచ్చ, నీలం, పసుపు రంగులతో నిండిపోయారు. నీలం, వంకాయ రంగులతో నిండిన పిల్లల ముఖాలు భయపెట్టేలా ఉన్నాయి.

షీలా ఆంటీ వారిని కిటికీలోంచి పిల్లలు హోలీ ఆడడం ఎక్కువసేపు చూడనీయొద్దని అనుకుంది. అందుకే ఆమె వారితో 'త్వరగా టిఫిన్ తిని రెడీ అవండి. మీరు నాతోపాటు మార్కెట్‌కు రావాలి' అంది.

కేయాన్, షాజ్‌నీన్‌కు వెళ్లడం ఇష్టం లేదు. కానీ



వాళ్లు షీలా ఆంటీతో వెళ్లడానికి రెడీ అయ్యారు.

షీలా ఆంటీ ఇద్దర్నీ ఒక బొమ్మల షాపుకి తీసుకెళ్లి వారికి వాటర్ గన్స్ చూడమని చెప్పింది.

అది చూసి తమను హెూలీ ఆడనివ్వనప్పుడు వాటర్ గన్స్ ఎందుకు కొంటుందని ఇద్దరూ ఆలోచించసాగారు.

షాపింగ్ చేసిన తర్వాత షీలా ఆంటీ వారిని ఒక పార్కుకు తీసుకెళ్లింది. పార్కులో ఇద్దరూ ఉదాసీనంగా కూర్చున్నారు. అయితే వికసించిన కోరల్, మోదుగు చెట్లు చూసి వాళ్లు ఎంతో సంతోషించారు. పార్కు అందాన్ని చూసేసరికి వారి బాధ దూరమైపోయింది.

పార్కులో పక్షుల జంట ఒకటి పూల నుండి మకరందాన్ని పీలుస్తున్నాయి.

మగపక్షి వీపుపై వంకాయ రంగు రెక్కలుంటే, ఆడపక్షి రెక్కలు ఆకుపచ్చగా, గోధుమ రంగులో ఉన్నాయి.

పూల నుండి మకరందం పీల్చడానికి అక్కడ పక్షులు మాత్రమే అతిథులు కాదు, వాటితోపాటు నారింజ రంగు చారలుగల రంగు రంగుల సీతాకోకచిలుకలు కూడా ఉన్నాయి.

చల్లని పిల్లగాలులు వీస్తున్నాయి. గాలి వాన పూలు చెట్లపై నుండి నేలపై పడుతుంటే మంచు పడినట్లు అనిపిస్తోంది. అది చూసి కేయాన్, షాజ్‌నీన్ పైకి పూలు విసరసాగాడు. షాజ్‌నీన్ గట్టిగా నవ్వుతోంది. కొద్దిసేపటికి షీలా ఆంటీ కూడా వారితోపాటు ఆడసాగింది. ఎర్రని పూలు ఆమె జుట్టులో చీరలో



SONAL & SUMIT

చిక్కుకున్నాయి.

తమ తల్లిదండ్రులతో, బామ్మ, తాతయ్యలతో అక్కడికి వచ్చిన పిల్లలు అది చూసి ఎంతో సంతోషించారు. కొద్దిసేపటి తర్వాత వాళ్లు కూడా ఆడడం మొదలుపెట్టారు.

పిల్లలు, పెద్దలకు ఈ పూల హోలీ ప్రత్యేకంగా, అద్భుతంగా అనిపించింది.

కొద్దిసేపటి తర్వాత పార్కు మూసివేసే సమయం వచ్చింది. పార్కు గార్డ్ విజిల్ ఊదసాగాడు. వాళ్లు బయటకు వెళ్లే సమయంలో షీలా ఆంటీ తొందరగా కొన్ని పూలు తీసి బ్యాగులో వేసింది. అది చూసి పిల్లలు ఆశ్చర్యపోయారు.

ఇంటికి తిరిగొచ్చిన తర్వాత షీలా ఆంటీ మోదుగు, కోరల్ పూలను ఒక గిన్నెలోని నీటిలో వేసింది. అందరికీ బాగా ఆకలి వేసింది. భోజనం చేశాక అందరూ నిద్రపోయారు.

కొద్దిసేపటి తర్వాత షీలా ఆంటీ పిల్లల్ని నిద్రలేపింది. వారిని పూలు వేసిన నీళ్ల పాత్ర దగ్గరకు పిలిచింది. ఆ నీళ్లు ఎరుపు రంగులోకి మారాయి.

'మీరు మీ వాటర్ గన్స్‌ను ఈ రంగుతో నింపుకోవచ్చు. ఇది ఎంతో సురక్షితమైన, సహజమైన రంగు' అని చెప్పింది షీలా ఆంటీ.

అది విని ఇద్దరూ ఎంతో సంతోషించారు. షీలా ఆంటీని హత్తుకున్నారు. మళ్లీ హోలీ ఆడసాగారు.

ముగ్గురూ బయట గార్డెన్‌లో సాయంత్రం వరకు హోలీ ఆడుతూనే ఉన్నారు. కేయాన్, షాజ్‌నీన్‌లకు ఇప్పటి వరకు ఆడిన హోలీలో ఇదే తనకు ఇష్టమైన మంచి హోలీ పండుగ. ●



కింద ఇచ్చిన బొమ్మలో చంపకవనం వాసులు ఒక తోటలో పూలతో పిక్నిక్ జరుపుకుంటున్నారు. చిత్రంలో చూసి అక్కడ ఏమేం పూలు ఉన్నాయో, ఎన్ని పూలు ఉన్నాయో చెప్పండి

# పూల పేర్లు చెప్పండి



జవాబు చివరి పేజీలో




# చంపక్

మీ పిల్లల ఊహలకు రెక్కలు తొడగండి

అత్యధికంగా పిల్లలు చదువుతోన్న మ్యాగజైన్ 'చంపక్' పిల్లలకు వినోదాన్ని, విజ్ఞానాన్ని అందిస్తూ 8 భాషల్లో ప్రచురితమవుతోంది. 65 లక్షల పాఠకులతో ముందుకు దూసుకెళుతోంది 'చంపక్'. జంతువుల పాత్రలతో పిల్లలను ఊహాలోకంలో విహరింపజేస్తూ నీతి కథలను అందిస్తోంది. 'చంపక్' పిల్లలందరికీ కావలసినంత వినోదాన్ని అందిస్తోంది.




## చంపక్ చందాదారులుగా చేరండి.

అవును, నేను 'చంపక్'కు కింది ఇచ్చిన విధంగా చందాదారుడిగా చేరాలనుకుంటున్నాను

| Tick | Year | No of Issues | Cover Price | You Pay | You Save |
|---|---|---|---|---|---|
| ☐ | 1 | 12 | 240 | 199 | 17% |
| ☐ | 2 | 24 | 480 | 350 | 27% |
| ☐ | 3 | 36 | 720 | 499 | 31% |

Mail this form along with your Cheque/DD

Name: Mr/Ms ____________________ Date of Birth DD MM YY

Address: ____________________

____________________ Pin ______

Mobile No. ______ Ph (Res): ______ e-mail: ______

Please find enclosed Cheque/DD No.: ______ Dated ______

Favouring DELHI PRAKASHAN VITRAN PTE LTD. payable at par.

Credit Card: ☐ Amex ☐ Visa ☐ Master Card ______ Expiry Date: MM YY

Card issuing bank: ______

Signature Date

**TERMS & CONDITIONS:**

Please fill in this order form and mail it with your remittance to Delhi Prakashan Vitran Pte Ltd, Delhi Press Building, E-8, Jhandewala Estate, Ground Floor, Rani Jhansi Marg, New Delhi-110055 This special offer is valid for a limited period. ~ Please allow 6-8 weeks for the delivery of your personal copy. ~ You will receive your copy of Champak by post/courier. ~ Cheques/ DD to be payable in India. All disputes shall be subject to Delhi jurisdiction only. For further information, please contact our subscription department:Phone:Toll free number 1800 103 8880, (from any land line or mobiles from 9:30 am to 5:30 pm Monday to Saturday).Call from Delhi : 011 – 41398888, Ext. 221, Fax: 011-41540714/41398855, E-mail:subscription@delhipress.in . You can also subscribe on line at http://www.delhipress.in/subscribe

# ఆసక్తికర విజ్ఞానం

## బూమ్‌రాంగ్ ప్రయోగం

### ఇలా చేయండి

బూమ్‌రాంగ్ వేటాడేందుకు ఉపయోగించే ఆయుధం. దీన్ని ఆస్ట్రేలియా సంతతి ఆది వాసీలు పక్షులు, ఇతర క్షీరదాలను పట్టుకునేందుకు ఉపయోగించేవారు. సాధారణంగా సంప్రదాయక బూమ్‌రాంగ్‌లను ఎముకలు, కర్రలతో తయారు చేస్తారు. అయితే మనం ఇక్కడ పేపర్ షీట్‌ను కత్తిరించి బూమ్‌రాంగ్ తయారు చేద్దాం. అదెలాగో ఇక్కడ చూద్దాం.

ఒక పేపర్ షీట్ తీసుకుని దీన్ని నిలువుగా అర్థ భాగం కట్ చేయండి. తర్వాత దీన్ని నిలువుగానే మడవండి.

1. 

దీంతో క్రీజ్ (మడత) ఏర్పడుతుంది. రెండు అర్థ భాగాల్లో కొంచెం ప్రదేశాన్ని వదిలేసి మధ్యలో క్రీజ్ వైపు

2. 

పై అర్థ భాగాన్ని కింది అర్థ భాగం పైకి మడవండి.

3. 

మూసి ఉన్న చివర మూలను మధ్య వైపు మడవాలి.

4. 

ఇరువైపుల పక్షాలను తెరిచి చివర్లను వాటి లోనికి మడవాలి. తెరిచి రెండవ స్టెప్‌ను మళ్లీ చేయండి.

5. 

కుడివైపు ఫ్లాప్‌ను తెరవండి. ఇప్పుడొక వజ్రం ఆకారంలో 2 రేఖలు ఒక దాన్ని ఒకటి క్రాస్ చేస్తూ కనిపిస్తాయి. ఈ క్రీజ్‌లను మరింత పదునుగా చేయండి.

6. 

కుడివైపు చివరను పించ్ వైపు నొక్కండి.

7. 

కింద చిత్రంలో చూపినట్లు మలచండి.

ఇప్పుడు క్రీజ్ సమతలాలను మడిచి మూలలను కలిపి మొనలను నిలపండి.

8. 

కింద రెక్కవైపు మొనలు మడిచి దిగువ ఉన్న రెక్కను మళ్లీ తెరవండి.

9. 

కిందివైపు రెక్కను మడిచి కుడివైపు తెరవండి. పై మూలను లోపలికి మడవండి.

10. 

మీరు బిందువు దగ్గరికి చేరాక అక్కడ రెక్కలు కలుస్తుంటాయి. దీంతో రూపొందే జేబు వైపు చివర్లను లోపలికి మడవండి.

11. 

### ఇది చూసి తెలుసుకోండి!

చెట్లలో కొన్ని రకాలు విత్తనాలను రెక్కల్లాంటి ఆకృతి గల తమ బీజ దళాలతో నలువైపులా వెదజల్లుతాయి. ఉదాహరణకు కీరా లేదా దోస తీసుకోండి. కీరా మొక్క చూడడానికి గ్లైడర్ (ఇంజన్‌లేని విమానం) లాగే ఉంటుంది. ఇది 13 సెంటీ మీటర్ల దాకా వ్యాప్తి చేయగలదు. దీని రెక్కల్లాంటి ఆకృతితో బీజాలను ఒక చోట నుంచి మరో చోటికి సులభంగా తీసుకెళతాయి. ఇలా మరో ప్రదేశంలో కొత్త మొక్కలు జన్మిస్తాయి. మేపిల్ చెట్ల విత్తనాల ఆకారం కూడా ఇలాగే ఉంటుంది. గాలితో విత్తనాలను చెట్లు సుదూరంగా విసరగలదు.



## ఇప్పుడు కాస్త ఆలోచించండి

### అయినా బూమ్‌రాంగ్ ఎందుకు తిరిగొస్తుంది?

బూమ్‌రాంగ్ లాంచ్ అయినప్పుడు మణికట్టు విసురుతో వలయంగా తిరుగుతూ వెళ్లింది. మొదటి సర్కిల్‌లో ఇందులోని లీడింగ్ వింగ్ ఇతర వాటిలో పోలిస్తే వేగంగా తిరిగింది. రెండో వలయంలో ఇది వ్యతిరేకంగా తిరిగొచ్చింది. ఎందుకంటే ఒక రెక్క మరో దానిపై భారంగా ఉండేది. అందుకే బూమ్‌రాంగ్ సర్కిల్ దిశ వైపు తిరగసాగింది. రెక్కల ఆకారం లిఫ్టులా పని చేసి బూమ్‌రాంగ్‌ను తిరిగి మీవైపు వచ్చేలా చేస్తుంది.

లిఫ్టుగా పని చేసినప్పుడు గాలి రెక్కల నుంచి వెళ్లినప్పుడు వస్తువును నేల నుంచి పైకి లేపగలదు. విమానం రెక్కలు ఎయిర్‌ఫైల్ ఆకారంలో ఉంటాయి.

ఎయిర్ ఫైయిల్ ఒక భాగం నొక్కుకుపోయి రెండో భాగం ముడుచుకుంటుంది. గాలి రెక్కల ముందు నుంచి వీస్తున్నప్పుడు ఈ ముడుచుకున్న భాగంలోకి వేగంగా వెళుతుంది. కానీ నొక్కుకున్న భాగంలోకి తక్కువ చేరుతుంది. దీంతో ఒత్తిడిపై మార్పు జరిగి రెక్కలు ముడత పడిన భాగం వైపు లోపలి ఉంటాయి.

గాలిలో పైన నిలవడానికి విమానం రెక్కలపై మలుపు పైవైపు ఉంటుంది. కానీ రేసింగ్ కారు రెక్కల్లో మలుపు కిందివైపు ఉంటుంది. దీంతో కారుతో నేలపైకి ఒత్తిడి పెరిగి వేగంగా పరుగెత్తేటప్పుడు గ్రిప్ దొరుకుతుంది.





## వీటికి వెతకండి

మీరు ఎప్పుడైనా ఆలోచించారా? అసలు రాకెట్ బాహ్య అంతరిక్షంలోకి రెక్కలు లేకున్నా ఎలా ఎగరగల్గుతుంది?
ఆస్ట్రేలియాలో బూమ్‌రాంగ్ గురించి తెలుసుకోండి. అవి మన బూమ్‌రాంగ్‌కు ఎంత భిన్నంగా ఉంటాయో తెలుసుకోండి.

## మీరు దీనికి సిద్ధమేనా?

మీ పేపర్ బూమ్‌రాంగ్‌ను రెండు రెక్కలు కలిసే దగ్గర పట్టుకోండి. మీ కుడి చేతి మణికట్టును విశ్రాంతిగా ఉంచి ఒక్కసారిగా విసిరేయండి. ఈ పేపర్ బూమ్‌రాంగ్ చాలా తేలికైనది. సులభంగా గాలిలోకి ఎగిరేయవచ్చు. అందుకే దీన్ని పరీక్షించేందుకు గాలి లేనప్పుడు ఇంట్లోనే విసరండి.

ఒక రెక్క మొనను తెరిచి చివర్లను మధ్య వైపు మడవండి. దీన్ని మళ్లీ తెరవండి.

12.



లోపలివైపు కుడి చివర్లు పైకి చేసి ఎడమ చివర్లను జేబులోకి పంపించండి. ఇతర రెక్క మొనను కూడా అలాగో చేయండి.

13.



ఇక మీ పని పూర్తయి పోయింది.




# రుచికరమైన కేక్

కథ ● పూనమ్ మెహతా

పండుగ సెలవులు మొదలయ్యాయి. సోనూ, మోనూ ఆనందంతో గెంతులేస్తున్నారు. ఇద్దరూ కవల కుందేళ్లు. నాలుగో తరగతి చదువుతున్నారు. ఉదయం ఆలస్యంగా లేవడం, రోజంతా టీవీ చూడడం, సాయంత్రం ఆటలు... ఇష్టమొచ్చినప్పుడు నిద్రపోవడం, కావాల్సినప్పుడు తినడం, తాగడం... ఇలా గడుపుతున్నారు.

చంపకవనంలో తమ స్నేహితులతో కలిసి ఇద్దరూ చాలా హంగామా చేస్తున్నారు. పింకూ ఎలుక, మౌంటీ ఉడుత, గౌరీ బాతు, గణపత్ కప్ప, చింకీ పిచ్చుక అందరూ ఒకసారి దాగుడు మూతలు, మరోసారి ఖో-ఖో ఆడుతుండేవారు. సోనూ, మోనూ వాళ్ల అమ్మ రాబీ వీళ్లందరితో ఇబ్బంది పడుతోంది. మురికిపట్టిన బట్టలు ఉతకడం, ఇల్లు శుభ్రం చేయడం, వంట వండడం, అంట్లు తోమడం, ఆపై పిల్లలు చెల్లాచెదురుగా వేసిన వస్తువులు సర్దడం లాంటి పనులతో పాపం ఆమె ఎంతో అలసిపోతోంది. సోనూ, మోనూలను చదువుకోమని చెబితే 'సెలవులు ఇచ్చింది ఎందుకూ?' అని తెలివిగా ప్రశ్నిస్తున్నారు. ఇంటి పనుల్లో సహాయపడమని తల్లి అడిగితే 'మేము అమ్మాయిలమా?' అని అంటున్నారు.

ఈ సెలవుల్లోనే సోనూ, మోనూ వాళ్ల నానమ్మ వచ్చింది. సోనూ, మోనూలు ఎంతో సంతోషంగా ఉన్నారు. నానమ్మ మొదటిసారి ఇక్కడికి వచ్చింది.

ఆమె వారి కోసం ఎన్నో బహుమతులు తెచ్చింది. కొత్త బట్టలు, చాక్లెట్స్, బొమ్మలు, ఇంటి అలంకరణ వస్తువులు, అమ్మకు కొత్త చీర, నాన్నకు కోటు,

ఫ్యాంటు, ఎండు ఫలాలు, కోవా, స్వీట్లు ఇంకా ఎన్నో తీసుకొచ్చింది.

కొన్ని రోజులు నానమ్మతో కలసి దగ్గలో ఉన్న స్థలాలు చూస్తూ గడిపారు. ఎండలు పెరిగాయి. ఇంటిని శుభ్రపరచడంలో సోనూ, మోనూ వాళ్ల నానమ్మ రాబీకి ఎంతో సహాయపడింది.

ఆమె కుట్లు, అల్లికలు బాగా చేస్తుంది. అందమైన టేబుల్ కవర్, నాప్‌కిన్, ఫ్లవర్ హోల్డర్ లాంటివి ఎన్నో సోనూ, మోనూలకు తయారు చేసి ఇచ్చింది. ఇల్లు మెరిసిపోతోంది. వస్తువులన్నీ శుభ్రంగా, అందంగా పేర్చారు. చక్కగా అలంకరించారు. ఇక వంటల సందడి మొదలైంది.

ఒకరోజు సోనూ, మోనూలతో వాళ్ల నానమ్మ 'వంట చేస్తారా?' అని అడిగింది. సోనూ, మోనూలు వాళ్ల నానమ్మ చెప్పగానే ఇంటిని శుభ్రపరచడంలో సహాయపడ్డారు. అది వారికి చాలా సంతోషం కలిగించింది. వాళ్లమ్మ రాబీ కూడా కొంచెం అలసిపోయినట్లు కనిపించేది.

ఇద్దరూ వెంటనే వంటలు చేస్తానన్నారు. కేక్ మీతోనే తయారు చేయిస్తానని వాళ్ల నానమ్మ అనగానే పాపం ఇద్దరూ ముఖం వేలాడేశారు. 'కేక్‌లాంటి వంటకాన్ని నాలుగో తరగతి విద్యార్థులు ఎలా చేయగలరు?' ఇద్దరికీ సంకోచం కలిగింది. కానీ వాళ్ల





నానమ్మ ధైర్యం చెప్పింది. 'భయపడకండి, నేను ఉన్నాను కదా!' అనగానే సోనూ, మోనూలు భయంగానే 'సరే'నన్నారు.

సోనూ, మోనూల నానమ్మ మరుసటి రోజు ఉదయం ఇద్దరినీ సామగ్రి తీసుకురమ్మని పంపించింది. 4 ప్యాకెట్ల గ్లూకోజ్ బిస్కెట్లు, ఒక పౌచ్ ఈనో, అరకప్పు మెత్తగా చేసిన చక్కెర, కొంచెం చాక్లెట్ ఎసెన్స్, గ్లాసున్నర పాలు, అలంకరణకు పెద్ద సైజు డైరీ మిల్క్ చాక్లెట్లు, జెమ్స్ బిళ్లలు వారు తీసుకొచ్చారు.

సోనూ, మోనూలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. వాళ్ల నానమ్మ ఇద్దర్నీ పిలిచి కిచెన్‌లోంచి మిక్సీ, ఎలక్ట్రిక్ ఓవెన్ బయటకు తీయించింది.

బిస్కెట్లను మిక్సీలో పొడి చేయమని సోనూకు చెప్పింది. సోనూ ఇంతకు ముందు ఎన్నడూ మిక్సీ ఆడించలేదు. కానీ నానమ్మతో కలసి బిస్కెట్లను మిక్సీలో వేసి పొడి చేశాడు. ఆమె దాన్ని జల్లెడపట్టింది.

ఇప్పుడు మోనూ వంతు వచ్చింది. చక్కెర పొడిని అందులో కలపమని చెప్పింది. చక్కెర, బిస్కెట్ పొడి కలపడంలో మోనూకు బోలెడంత ఆనందం కలిగింది. చేతులు, గిన్నె ఎలాంటి తడి లేకుండా ఉండాలని నానమ్మ చెప్పింది.

ఇప్పుడు సోనూ రెండు, మూడు చుక్కలు చాక్లెట్ ఎసెన్స్ ఈ మిశ్రమంలో కలిపాడు. నానమ్మ అందులో పాలు కలిపి పేస్టుగా చేయమంది. సోనూ ఆ మిశ్రమాన్ని, మోనూ గిన్నెను పట్టుకున్నారు.

ఇప్పుడు సోనూ, మోనూ వాళ్ల నానమ్మ అందులో ఈనో కలిపి గట్టిగా కుదిపింది. మిశ్రమం కొంచెం పొంగింది. ఓవెన్ గిన్నెలో కొంచెం నెయ్యి పూసి అందులో మిశ్రమం వేసి, ఉష్ణోగ్రతను 200 డిగ్రీలకు సెట్ చేసింది.

సోనూ, మోనూలు చూస్తుండగానే కేక్ తయారైపోయింది. ఎంతో సులభంగా పూర్తయ్యింది. నానమ్మ వారితో డైరీ మిల్క్ చాక్లెట్ తురుము పట్టమని చెప్పింది. చాక్లెట్ తురమడానికి ఇద్దరూ పోటీపడ్డారు.

ఇద్దరికీ నానమ్మ రెండు వేర్వేరు చాక్లెట్లు

ఇచ్చేసింది. చాక్లెట్ పౌడర్ చేయడం వారికి నిజంగా సరదా కలిగించింది. మధ్య మధ్యలో సోనూ, మోనూలు రుచి కూడా చూసేవారు. ఆ పౌడర్‌ను ఫ్రిజ్‌లో పెట్టమని నానమ్మ వారికి చెప్పింది. జెమ్స్ బిళ్లలను సగం సగం కట్ చేయమన్న పని కూడా చాలా ఆనందం కలిగించింది. వాటిలో సగానికి తక్కువగా, ఎక్కువగా కట్ అయినవి నేరుగా నోట్లోకి పోయేవి.

అరగంట తర్వాత కేక్ ఉడికాక పొంగసాగింది. అప్పుడు వాళ్ల నానమ్మ చాక్లెట్ పౌడర్‌ను కేక్‌పై చల్లి కట్ చేసిన జెమ్స్ బిల్లలను అలంకరించింది. కేక్ చాలా అందంగా కనిపిస్తోంది. సువాసన కూడా వారిని ఆకర్షిస్తోంది. పిల్లలు కేక్‌ను చూడడానికి తొందరపడుతున్నారు. రాబీ పని పూర్తి చేసుకుని వచ్చి సోనూ, మోనూలు కిచెన్ పనిలో సహాయపడడం చూసి సంతోషించింది.

కేక్‌ను గుచ్చి చూశారు. మిశ్రమం చేతికి అంటలేదు. తయారైనట్లు తేలాక వాళ్ల నానమ్మ కేక్‌ను బయటకు తీసింది. పెర్‌ఫెక్ట్‌గా తయారైంది. డైనింగ్ టేబుల్‌పై పెట్టి కేక్‌ను చల్లబరిచారు. పిల్లలకు రుచి చూడాలనిపిస్తోంది.

ఉదయాన్నే స్నేహితులు ఒక్కొక్కరుగా వస్తున్నారు. సోనూ, మోనూ వాళ్ల నానమ్మ సోనూ, మోనూల స్నేహితులందరి ముందు వారు తయారు చేసిన కేక్‌ను ఉంచింది. ఈ కేక్‌ను తామే చేశామని వారే నమ్మలేకపోతున్నారు.

పిల్లలు, పెద్దలు కేక్‌ను ఎంతో మెచ్చుకున్నారు. సోనూ, మోనూలకు చాలా సంతోషం కలిగింది. రాబీ అతిథులందరినీ ఆహ్వానించి కేక్ తినిపిస్తూ ఇది తమ సోనూ, మోనూలే తయారు చేశారని గర్వంగా చెబుతోంది. బిస్కెట్ కేక్ వారిని రాత్రికి రాత్రే స్టార్‌లను చేసింది. కష్టానికి ఫలితం తియ్యగా ఉంటుందని ఇద్దరూ వినేవారు. కానీ ఇప్పుడు స్వయంగా రుచి చూశారు. ఆ రోజు నుంచి సోనూ, మోనూలు ఇంటి పనుల్లో అమ్మకు సహాయపడాలని ప్రామిస్ చేసుకున్నారు. ●



SONAL & SUMIT

# చిన్నారి కలంతో

మా ఊరిలో అందరూ సూర్యోదయం కంటే ముందే నిద్రలేస్తారు. అక్కడ నలువైపులా చెట్లే ఉంటాయి. మా ఊరిలో ఒక పెద్ద తోట ఉంది. అందులో బత్తాయి, జామ, దానిమ్మ లాంటి పండ్లు, చెట్లు ఉంటాయి. మేము ఎప్పుడైనా ఈ పండ్లు తెంపుకుని తినొచ్చు. ప్రజలు చెట్లను కొట్టి ఇళ్లు కట్టుకుంటున్నారని మా అమ్మమ్మ చెబుతుంటారు. చెట్లు లేకుండా దేశం బాగుండదు. చెట్లు నరికితే భూమికి చాలా నష్టం జరుగుతుందని అందరికీ తెలియజెప్పాలి. నేను నా స్నేహితులతో కలిసి ప్రతిరోజూ చెట్లు నాటడం మొదలుపెట్టాను. వాటికి ఉదయం, సాయంత్రం నీళ్లు కూడా పోస్తున్నాను.

శివాంగీ విశ్వకర్మ, 12 సంవత్సరాలు,
బాందా.



విశాఖా త్రిపాఠీ, 11 సంవత్సరాలు,
జైన్‌పూర్.



గర్వితా చౌధురి, 13 సంవత్సరాలు,
ఢిల్లీ.




పూర్వాభట్, 10 సంవత్సరాలు,
అహ్మదాబాద్.

మీరు రాసిన కథలు, పొడుపు కథలు, జోకులు మీ పేరు, వయసు, అడ్రసు, ఫోన్ నెంబరుతో మాకు పంపించండి :
'చంపక్', ఢిల్లీ ప్రెస్, ఎ-4, శ్రీరాం ఇండస్ట్రియల్ ఎస్టేట్, వడాలా, ముంబై-400031
ఇ-మెయిల్ : writetochampak@delhipress.in
ఫేస్‌బుక్ పేజీలో చూడండి : www.facebook.com/ChampakMagazine.




# అసలు గాడిద ఎవరు?

కథ ● వందనా గుప్తా

గప్పూ గాడిద బాగా కష్టపడేవాడు. ఇతరులకు సహాయ పడేవాడు. అతడు మోటూ ఏనుగు, కాలూాల తోట నుంచి పండ్లను మార్కెట్‌కు తరలించే పని చేసేవాడు. మోటూ, కాలూాలు స్నేహితులు. మోటూకు అరటితోట ఉండేది. కాలూ తోటలో మామిడి, జామ, సపోటా లాంటి సీజనల్ ఫలాలు పండేవి.

గప్పూ ప్రతిరోజూ ఉదయం తోటకు వెళ్లేవాడు. ఇద్దరు స్నేహితుల తోటలు పక్క పక్కనే ఉండేవి. గప్పూ ఒక్కోసారి రెండు, మూడుసార్లు తిరిగి పండ్లను మార్కెట్‌కు చేర్చేవాడు. అక్కడ ఫగ్గూ జింక పండ్ల దుకాణం ఉండేది. అందులో పండ్లు అమ్ముతుండేవాడు. మోటూ, కాలూాలు సాధారణంగా ప్రతి ట్రిప్పుకు 50 రూపాయలు ఇవ్వాలని ముందే నిర్ణయించారు. అయితే ప్రతి నెలా మొదటి తేదీన వారు అతనికి రెండు వేల రూపాయలు ఇచ్చేవాళ్లు.

గప్పూ అవి తీసుకుని మౌనంగా వెళ్లిపోయేవాడు. అతడు వెళ్లాక కాలూ, మోటూాలు నవ్వుకుంటూ 'ఎంతైనా గాడిద కదా, కూలీ పని చేయడమే తెలుసు. కానీ లెక్కలు చేయలేడు'




‘చంపక్’ యాజమాన్యం ఇంకా ఇతర విషయాలకు సంబంధించిన
వివరాలకై ఫారం సంఖ్య 4 లోని 8 వ నియమాన్ని చూడండి

| | | |
|---|---|---|
| 1 మరియు 2 ప్రచురణ స్థలం | : | న్యూఢిల్లీ |
| ప్రచురణ సమయం | : | నెలకోసారి |
| 3, 4 మరియు 5 | | |
| ప్రచురణ కర్త మరియు సంపాదకుని పేరు | : | పరేష్‌నాథ్ |
| జాతీయత | : | భారతీయుడు |
| చిరునామా | : | ఇ-3, జండేవాలా ఎస్టేట్, రాణీ ఝాన్సీ మార్గ్ న్యూఢిల్లీ - 110055 |
| 6 : ఈ పత్రికకు సంబంధించి పెట్టుబడిలో 1% కంటే ఎక్కువ వాటా కలిగిన ఇతర భాగస్వాముల పేర్లు, చిరునామా | : | ఢిల్లీ ప్రెస్ పత్ర ప్రకాషన్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ-3, జండేవాలా ఎస్టేట్, రాణీ ఝాన్సీ మార్గ్ న్యూఢిల్లీ - 110055 |

పరేష్‌నాథ్ అనబడే నేను నాకు తెలిసినంతవరకు పైన ఇచ్చిన వివరాలు
విశ్వసనీయంగా
సరైనవేనని ధృవీకరిస్తున్నాను.

పరేష్‌నాథ్, ప్రచురణ కర్త


అనుకునేవారు.

ఒకరోజు గప్పూ పండ్లు తీసుకుని మార్కెట్‌కు వెళ్లినప్పుడు ఫగ్గూ అతనితో ‘ఇవాళ నా ఆరోగ్యం బాగో లేదు. నేను దుకాణం మూసేసి ఇంటికెళుతున్నాను. నువ్వు పండ్లు వెనక్కి తీసుకెళ్లు’ అన్నాడు.

పండ్లు వెనక్కి తీసుకెళితే పాడైపోతాయని గప్పూ తానే పండ్లు అమ్మాలని అనుకున్నాడు.

గప్పూ రోజంతా కష్టపడి పండ్లు అమ్మి సాయంత్రం ఒక కాగితంపై లెక్కరాసి మోటూ, కాలూలు దగ్గరికి వెళ్లాడు.

మోటూ, కాలూల లెక్కల కాగితం, డబ్బులు చూసి ఆశ్చర్యపోయారు. కాగితంపై ఏయే పండ్లు ఎన్ని కిలోలు ఉన్నాయో, ఎంత ధరకు అమ్ముడుపోయాయో సరిగ్గా లెక్క ప్రకారం గప్పూ డబ్బులు తీసుకొచ్చాడు.

‘ఫగ్గూ రోజూ ఇలా లెక్కరాసి ఇవ్వడే. మనం

అతని నుంచి నెలకోసారి మాత్రమే లెక్క చేయిస్తాం. ఇవాళ ఎందుకు వచ్చాడు?' అని అడిగారు.

'ఇవాళ ఫగ్గూ ఆరోగ్యం బాగో లేదు. ఈ పండ్లు నేనే అమ్మి, లెక్కలు రాసి తెచ్చాను' అన్నాడు గప్పూ.

'నీకు చదవడం, రాయడం తెలుసా?' మోటూ, కాలూ ఆశ్చర్యంగా అడిగారు.

'అవును మా అమ్మ నన్ను స్కూలుకు పంపించేది. నాకు లెక్కలు అన్నింటికంటే ఇష్టమైన సబ్జెక్టు. సాయంత్రం నేను మా ఇంట్లో

మాకు నష్టం జరగకుండా కాపాడావు. అసలు గాడిదలు మేమే! మమ్మల్ని క్షమించు. ఇవాళ్టి నుంచి నువ్వు కూలీ చేయడం మానెయ్. మేము స్కూలు తెరుస్తాం. అందులో నువ్వు చదువు చెప్పు, తగినంత వేతనం అందిస్తాం' అన్నారు.

'నేను చదువుకున్న వ్యక్తినైతే ఏమిటి? ఏ పనైనా ఎక్కువ తక్కువలుండవు. నేను ఉదయం



SONAL & SUMIT

పేద పిల్లలకు ఉచితంగా ట్యూషన్ కూడా చెబుతాను' అన్నాడు గప్పూ.

ఇది వినగానే మోటూ, కాలూలు సిగ్గుతో చిన్నబోయి 'మేము నీ మంచితనాన్ని మూర్ఖత్వం అనుకున్నాము. నిన్ను దోచుకుంటూ ఉన్నాం. అయినా నువ్వు మౌనం వహించి ఇవాళ

పండ్లు మోస్తాను. పగలు చదువు చెబుతాను' అన్నాడు గప్పూ.

కాలూ, మోటూలు వెంటనే గప్పూ కూలీకి పూర్తి డబ్బులు ఇచ్చేసి, తప్పు చేసినందుకు ప్రాయశ్చిత్తంగా స్కూలు తెరిచేందుకు సిద్ధమయ్యారు. ●

# చుక్కలు కలపండి



## సరైన వర్ణన చెప్పండి

కింద ఇచ్చిన వాక్యాల్లో ఏ వాక్యాలు తప్పు?

1. కోతి తన నాలుగు కాళ్లతో నడుస్తుంది.
2. సైనికులు యుద్ధంలో పోరాడతారు.
3. ట్రాఫిక్ పోలీస్ బ్యాంకులో పని చేస్తాడు.
4. సముద్ర తీరాలపై మీకు సముద్ర ముత్యపు చిప్పలు లభిస్తాయి.
5. కెమిస్ట్ చిల్లర వస్తువులు అమ్ముతాడు.
6. వంకాయ ఒక ప్రాథమిక రంగు.
7. సూర్యుడు తూర్పున అస్తమిస్తాడు.

జవాబు చివరి పేజీలో





# ఏమిటో చెప్పండి



# మీకెన్ని తెలుసు?

1. చివర్లు కత్తిరించి వేరు చేయండి,
మధ్యలో కత్తిరించి గడ్డిలా మార్చండి,
మూడక్షరాల ధాన్యాన్ని నేను,
నన్ను ఉడికించి తినండి.

2. రాత్రంతా సువాసన వెదజల్లుతాయి
చక్కగా వికసించిన ఈ పూలు,
ఉదయం కాగానే ఈ పూలు,
గుభాళించడం మర్చిపోతాయి.

3. మీ ఇంట్లోకి వచ్చే వారి
మూడక్షరాల పేరు చెప్పండి,
మొదటి రెండక్షరాలు అతిగా అయితే,
చివరి రెండక్షరాల తిథి చెప్పండి.

4. లక్‌తో నా పేరు మొదలవుతుంది,
నవాబుల నగరంగా పిలుస్తారు నన్ను,
ఓ రాష్ట్ర రాజధాని నేను,
నాకు ఎవరితోనూ శత్రుత్వం లేదు.

---

జవాబులు (ఏమిటో చెప్పండి?) :
1. బియ్యం 2. నీల సంపంగి పూలు 3. అతిథి 4. లక్నో.

జవాబులు (మీకెన్ని తెలుసు?) : 1. ఘ 2. ఖ 3. ఘ 4. ఖ 5 ఘ.

1. వీటిలో 'శీతరక్తక ప్రాణి' కానిదేది?
(క) పక్షి
(ఖ) సరీసృపం
(గ) ఉభయచర జీవి
(ఘ) చేప

2. పాకే జంతువుల్లో వీపుపై కవచం ఉండే జంతువు ఏది?
(క) బల్లి
(ఖ) తాబేలు
(గ) కప్ప
(ఘ) మొసలి

3. అతి పొడవైన, అత్యంత విషపూరిత పాము ఏది?
(క) ర్యాటిల్ స్నేక్
(ఖ) నాగరాజు
(గ) కొండ చిలువ
(ఘ) అనకొండ

4. పాకే జీవుల్లో ఏ జీవిని మన ఇళ్లలో సులువుగా చూడగలం?
(క) పాము
(ఖ) బల్లి
(గ) ఎస్ట్యూరియన్ క్రొకడైల్
(ఘ) సముద్రపు తాబేలు

5. వర్షాకాలంలో మీరు ఏ పాకే జంతువు గొంతు వింటారు?
(క) మొసలి
(ఖ) తాబేలు
(గ) బల్లి
(ఘ) కప్ప

# చెదిరిన రంగులు

కథ ● లాల్‌బహదూర్ శ్రీవాత్సవ్

చింపూ కుందేలు చంపకవనంలో అత్యంత తెలివైన స్వీట్ల వ్యాపారి. చంపకవనమంతా అతని చేతులతో చేసిన స్వీట్లు ఎంత రుచికరంగా ఉంటాయంటే అందరూ చింపూ తయారు చేసే తాజా స్వీట్లంటే ఎంతో ఇష్టపడతారు.

చింపూ కుందేలు స్వీట్ల వ్యాపారం వంశపారం పర్యంగా వస్తోంది. ఎన్నో తరాలు వెళ్లిపోయాయి. చింపూ కుందేలు తయారు చేసే కేసరి హల్వా చంపకవనంలో ఎంతో ప్రసిద్ధి చెందింది. చంపకవనంలోనే కాదు, చుట్టు పక్కల సుందరవనం, వృందావనం, రాజవనం, మధువనంలో నివసించే ప్రజలు తమ ఇంట్లో ఏదైనా ముఖ్యమైన వేడుక లేదా ఏదైనా కార్యక్రమముంటే అందరూ చింపూ కుందేలుకే స్వీట్లు ఆర్డర్ ఇస్తారు.

చింపూ కుందేలుకు గుట్లా కోతి, మీకు జిరాఫీ, చబీలీ హంస, పురాణ్ పిల్లి, వసంతి ఉడుత సహాయం చేస్తాయి. ఇవన్నీ టీమ్ వర్క్‌తో వెంటనే ఆర్డర్ చేసిన స్వీట్లను తయారు చేస్తారు.

చింపూ ఎప్పుడూ వాళ్లని కార్మికులుగా భావించలేదు. వారిని కుటుంబ సభ్యులుగా భావించాడు. దాంతో అందరూ చక్కగా కలసిమెలిసి ఉంటారు.

చింపూ టీమ్ శ్రమ వలన బ్యాంక్ బ్యాలెన్స్ బాగా నిండింది. ఆ డబ్బుతో అక్కడా ఇక్కడా స్వీట్లు చేయడం కంటే ఒక స్వీట్ షాప్ తెరవాలని నిర్ణయించారు.

మరుసటి రోజు అందరూ దీనికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడడానికి నగర పాలక సంస్థ సి.ఎం.ఓ. జాతూ షేర్ సింహంను కలవడానికి వెళ్లారు.

చింపూ అతనితో 'సర్, ఇది మా అప్లికేషన్. మేము స్వీట్ షాప్ తెరవాలనుకుంటున్నాం. బస్టాండ్



కాంప్లెక్స్‌లో ఒక దుకాణం ఖాళీ ఉందని మాకు తెలిసింది'

'అవును, షాపు ఖాళీగా ఉంది. కానీ అద్దె ఎక్కువగా ఉంటుంది' అన్నాడు.

'సర్, అద్దె ఎంత?

'ప్రతీ నెలా వెయ్యి రూపాయల అద్దె. అడ్వాన్స్‌గా 10 వేల రూపాయలు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది' అన్నాడు.

అందరూ ఒకేసారి 'మేం రడీ, రేపొచ్చి మేము డబ్బు డిపాజిట్ చేస్తాం' అన్నారు. మర్నాడే చింపూ డబ్బు డిపాజిట్ చేసి సీ.ఎం.ఓ. దగ్గర్నుండి తాళం చెవి తీసుకున్నాడు.

స్వీట్ షాప్ ఫర్నీచర్‌ను కార్పెంటర్ రికూ ఎలుగుబంటి తయారు చేశాడు. ఫర్నీచర్ మొత్తం ఆధునికంగా ఉంది. స్వీట్ షాప్‌కు 'చింపూ స్వీట్స్' అని పేరును అందరి అనుమతితో పెట్టారు.



స్వీట్ షాప్‌ను అట్టహాసంగా ప్రముఖ వ్యక్తి సంగ్రామ్ సింగ్‌తో రిబ్బన్ కటింగ్ చేయించి ప్రారంభించారు. చింపూ షాపులో టీమ్‌లోని సభ్యులందరూ కలసి రోజూ పొద్దున అటుకుల ఉప్మా, జిలేబీ, పగటివేళ సమోసా కచోరీతో పాటు రస్‌మలై, గప్‌చుప్ ఛేనా బర్ఫీ, గులాబ్ జామూన్, రసగుల్లాలు, కాజూ కత్లీ, రుచికరమైన కేసర్ హల్వా తయారు చేసేవారు. అందరి శ్రమ ఫలించింది. షాపు విపరీతమైన రద్దీతో హౌస్‌ఫుల్‌గా నడవసాగింది.

ఎవరైనా విజయం సాధిస్తే వారి విజయాన్ని చూసి అసూయపడేవారు ఎప్పుడూ ముందే ఉంటారు. చింపూ స్వీట్ షాప్ తెరిచినప్పటి నుండి దగ్గర్లోనే మరో స్వీట్ షాప్ నడుపుతోన్న రంగా నక్క మనసులోనే చింపూ అసూయతో రగిలిపోతున్నాడు.

రంగా షాపులో నాణ్యతలేని పదార్థాలతో స్వీట్లు చేస్తాడు. చింపూ నాణ్యతగల స్వీట్ల ముందు రంగా షాపు ఫ్లాఫ్ అయింది. రంగా ఏదో ఒక కుట్ర చేయాలనే ఆలోచనతోనే ఉన్నాడు. చింపూ షాపును వదిలేసి పారిపోయేలా ఏదైనా కుట్ర పన్నాలని చూస్తున్నాడు. అందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాడు. ఓసారి తన షాపులోని చెత్తను చింపూ షాపు ముందు విసిరేసేవాడు. మరోసారి పేడ వేసి మురికిగా చేసేవాడు.

చింపూ సంస్కారవంతమైన స్వీటు షాపు వ్యాపారి. ఏదో ఒకరోజు రంగా నక్క మారతాడని భావించేవాడు.

హోలీ రంగుల పండుగ దగ్గర్లోనే ఉంది. చంపకవనంలో ప్రతీ సంవత్సరం హోలీ పండుగ రోజు వేడుకలు వైభవంగా జరుగుతాయి. హుడ్‌దంగ్ సమితి అధ్యక్షుడు, సభ్యులు హోలీ పండుగ రోజు కోసం హల్వా ఆర్డర్ ఇవ్వడానికి చింపూ షాపుకి వెళ్లారు. చింపూ షాపులోకి హుడ్‌దంగ్ సమితి సభ్యులు వెళ్లడం

చూసిన రంగా అసూయతో రగిలిపోయాడు.

సమితి సభ్యులు చంపకవనం మొత్తానికి ఒక క్వింటాల్ కేసరి హల్వా ఆర్డర్ బుక్ చేస్తామని చింపూతో అన్నారు. ఇదే విషయాన్ని ఎంతో శ్రద్ధగా, చెవులు రిక్కించి వింటున్నాడు రంగా.

అంతపెద్ద ఆర్డర్ రావడంతో చింపూ, అతని టీమ్ వారు కేసరి హల్వా చేయడంలో నిమగ్నమయ్యారు. రెండు రోజులు కష్టపడ్డ తర్వాత హల్వా సిద్ధమైంది. పొద్దున్నే సమితి సభ్యులు హల్వా తీసుకెళ్లడానికి రాబోతున్నారు. పాలకోవా కలిపీ కలిపీ అందరూ అలసిపోయారు. అందరూ తమ తమ ఇళ్లకు వెళ్లిపోయారు. హడావుడిలో షాపుకి తాళం వేయడం మర్చిపోయారు.

రంగా నక్క దృష్టి చింపూ స్వీటు షాపుపై పడింది. షాపుకి తాళం లేకపోవడం చూసి అతని మనసులో చెడు ఆలోచన వచ్చింది. అతను షటర్ లేపి, కొద్దిసేపటి తర్వాత షటర్‌ను కిందకు దింపాడు.

హలీ రోజు పొద్దున్నే చింపూ షాపు తెరవగానే హుడ్‌దంగ్ సమితి సభ్యులు హల్వా తీసుకెళ్లడానికి వచ్చారు.

చింపూ అన్నా, మా కేసరి హల్వా రెడీ అయిందా?'

'ఆ... రడీగా ఉంది. ఎంతో రుచికరంగా చేశాం'

'ఎంతివ్వాలి?' అడిగారు.

వారితో చింపూ 'ముందు మీరు హోలీ ఉత్సవాన్ని గ్రాండ్‌గా జరుపుకోండి. తర్వాత వచ్చి డబ్బివ్వండి. తొందరేముంది' అన్నాడు చింపూ.

రెండు పెద్ద తిపాలాల్లో కేసరి హల్వాను ఆటోలో పెట్టుకుని సభ్యులు అక్కడి నుండి హుడ్‌దంగ్ ఉత్సవం జరుపుకునే చోటుకి వెళ్లారు.

హోలీ రంగుల్లో అందరూ తడిసిపోయారు. ఒకరిపై ఒకరు గులాల్ చల్లుకుని నీళ్లలో రంగులు కలిపి పిచికారి చేశారు. డోలు వాయిద్యంతో శృతి కలుపుతూ 'ఈరోజు హోలీ ఆడతాం... ఆడుతూనే ఉంటాం...' అని పాడుతూ ఆనందంతో ఊగిపోతున్నారు.

హోలీ ఆడి ఆడి అలసిపోయిన వారికి హల్వా తియ్యని సువాసన ముక్కుపుటాల్ని తాకేసరికి ప్రాణం లేచొచ్చింది.

అందరూ ఇష్టంగా హల్వా తిన్నారు. కొద్దిసేపటి తర్వాత హల్వా తిన్న





వారందరిలో కొందరికి వాంతులు అవుతుంటే, మరి కొందరికి తల తిరుగుతోంది. ఇంకొందరు స్పృహ తప్పి పడిపోయారు.

హుడ్‌దంగ్ సమితి సభ్యులు వెంటనే హాస్పిటల్‌కు ఫోన్ చేసి అంబులెన్స్ పిలిపించారు. డాక్టర్ రాముా ఏనుగు అందరినీ చెకప్ చేసి, భయపడాల్సిందేమీ లేదని, ఇంకాస్త ఆలస్యంగా తీసుకొస్తే ప్రమాదం పెరిగి ఉండేదని చెప్పాడు.

డాక్టర్ అందరికీ గ్లూకోజ్ పెట్టాడు. పోలీసులకు రిపోర్ట్ చేశాడు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ గేండాసింగ్ చింపూ కుందేలును పట్టుకోవడానికి షాపుకి వెళ్లాడు. షాపుకి వెళ్లగానే నిన్ను అరెస్ట్ చేయడానికి వచ్చానని చింపూతో చెప్పాడు.

'నేను చేసిన తప్పేంటి ఇన్‌స్పెక్టర్‌గారు?' అడిగాడు చింపూ.

'నీ షాపులో హల్వా తిన్నవారందరూ జబ్బుపడ్డారు' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

ఏదో జరిగిందని చింపూకి అర్థమైంది. అతను షాపులో జాగ్రత్తగా పరిశీలిస్తే ఏదో తేడాగా అనిపించింది.

చింపూ ఇన్‌స్పెక్టర్‌తో 'ఇన్‌స్పెక్టర్‌గారు, కాస్త ఆగండి. ముందు ఎదుట ఉన్న షాప్ యజమాని రంగా నక్కను ప్రశ్నించండి' అని అన్నాడు.

పోలీసులను చూస్తూనే రంగా నక్క హడావుడిగా షాపు మూసేస్తున్నాడు. పోలీసులను చూసి పారిపోబోయాడు. ఇన్‌స్పెక్టర్ కొంచెం దూరంలోనే రంగాను పట్టుకుని, చింపూ షాపు దగ్గరికి తీసుకొచ్చాడు.

'నేను నిర్దోషిని. నన్ను వదిలేయండి' ప్రాధేయపడుతూ అన్నాడు రంగా.

చింపూ కుందేలు వెంటనే అన్నాడు 'ఒకవేళ నువ్వ నిర్దోషివైతే మేము నిన్ను వదిలేస్తాం. కంప్యూటర్ బటన్ నొక్కగానే దృశ్యాలు కనిపించాయి. తనను తాను కంప్యూటర్‌లో చూసుకుని రంగా నిశ్చేష్టుడయ్యాడు'

చిత్రాల్లో రంగా జేబులో నుండి బాటిల్ తీస్తున్నాడు. నెమ్మదిగా హల్వా గిన్నెల్లో కేసరి రంగు ఉన్న సీసా మొత్తం అందులో వంపేశాడు.

తను పట్టుబడడంతో రంగా ఇన్‌స్పెక్టర్ గేండాసింగ్ కాళ్లపై పడి ప్రాధేయపడసాగాడు.

'నీ తప్పుడు పనులవల్లే నువ్వు పట్టుబడ్డావు. చింపూ కుందేలు తన షాపులో సీసీ టీవీ కెమేరా పెట్టకపోయి ఉంటే నువ్వెప్పటికీ పట్టుబడేవాడివి కాదు. ఇక పద, జైల్లో ఊచలు లెక్కబెట్టు' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

రంగా నక్క మనసులోనే తాను చేసిన పనికి పశ్చాత్తాపపడ్డాడు. కేసరి పాలకోవాలో వేసిన హోలీ రంగులు కూడా జీవితం రంగుని మార్చాయి. ●

# మీకు తెలుసా?

## భారత్‌లో హోలీ వేడుక

**బర్సానా, ఉత్తరప్రదేశ్ :** బర్సానాలో సంప్రదాయకంగా హోలీ జరుపుతారు. ఈ పండుగను 'లట్‌మార్' పేరుతో వారం ముందే మొదలుపెడతారు. ఇందులో మహిళలు లాఠీతో పురుషులను కొడతారు. పురుషులు డాలుతో అడ్డుకునే ప్రయత్నం చేస్తారు.

**జైపూర్, బాన్స్‌వాడ (రాజస్థాన్) :** జైపూర్‌లో 'హాథీ ఉత్సవ్'తో ఈ పండుగను ప్రారంభిస్తారు. ఏనుగులను సంప్రదాయ బద్ధంగా అలంకరించి రోడ్లు, వీధుల్లో తిప్పుతారు. అతిథుల కోసం ఎన్నో రకాల ఆటలు నిర్వహిస్తారు.

# కోడిపిల్ల రోజు

ఈ కథను చిత్రాలు, పదాలతో రాశారు. దీన్ని చదవండి.

ఒక ఉండేది. దానికి రోజంతా తన లో ఉండడమే ఇష్టం. అది ఎప్పుడూ బయటికి ఆడుకోవడానికి వెళ్లకపోయేది. కానీ ఒకరోజు దాన్ని బయటకు వెళ్లి, కొన్ని వ్యాయామాలు చేయమని చెప్పింది. బయట అది , 3 ఇతర లను చూసింది. దాన్ని చూసి 'రా, మాతో ఆడుకుందువుగానీ' అని పిలిచాయి. మైదానమంతా ఆడుతూ తిరగసాగింది. అవి వైపు పరిగెత్తాయి. ల పైనుంచి దూకాయి, చివరగా పచ్చని లో పడుకున్నాయి. తర్వాత లోకి వచ్చిన ను ఇలా అడిగింది. 'ఈరోజు ఎలా గడిచింది?' అప్పుడు చిట్టి కోడిపిల్ల చిరునవ్వు నవ్వి 'చాలా బాగుంది' అని చెప్పింది.

జవాబు చివరి పేజీలో



# కొంచెం స్మార్ట్ వర్క్ చేయండి

హోలీ పండుగను మరింత రంగులమయం చేయండి. స్టెన్సిల్ సహాయంతో అందంగా చేయండి.

## స్టెన్సిల్ ఆర్ట్

### మీకు కావలసినవి :

చార్ట్ పేపర్, కత్తెర లేదా బాక్స్ కటర్, ఒక పెన్సిల్, పెయింట్స్, బ్రష్, టూత్‌బ్రష్.

పేపర్ షీట్‌పై డిజైన్ గీయండి. దీని కోసం ఎవరైనా పెద్దవారి సహాయం తీసుకోండి. డిజైన్ ఆకారాన్ని కట్ చేయండి.






Photos and Text: Niranjan R.
Design: Shalmali Alwe

మీ స్టెన్సిల్ తయారు చేయడానికి చార్ట్ పేపర్‌పై ఒక డిజైన్ వేయండి. దాన్ని కట్ చేయండి. అలా మిగిలి ఉన్న అవుట్‌లైన్ స్టెన్సిల్

మీ కాన్వాస్‌పై స్టెన్సిల్‌ను పెట్టండి. తర్వాత లోపలి భాగాన్ని రంగులతో సమానంగా నింపండి.

స్టెన్సిల్ పూర్తయ్యే వరకు కదలకూడదని నిశ్చయించుకోండి.

## రకరకాల డిజైన్లు, ప్యాటర్న్‌లతో ఆడుకోండి





టూత్‌బ్రష్‌తో పెయింట్ వేయడానికి ప్రయత్నించండి. మీ స్టెన్సిల్‌ను మరింత ప్రభావవంతంగా చేయడానికి ఉపయోగపడే వస్తువులేమైనా ఉన్నాయా?

మీరు మీ బ్యాక్ గ్రౌండ్‌ను విభిన్న ప్యాటర్న్‌లలో పెయింట్ చేయగలరా? మీ స్టెన్సిల్‌తో దీనిపై బొమ్మ వేయగలరా?

**మీరు తయారు చేసిన స్టెన్సిల్ ఆర్ట్‌ను writetochampak@delhipress.in కు పంపించండి.**

# తాతగారు, పారా ఒలింపిక్స్

కథ ● వివేక్ చక్రవర్తి




అతను ప్రారంభించిన పోటీలు అంతర్జాతీయ పోటీలుగా ఎలా మారాయి?
1952లో నెదర్లాండ్ (ప్రస్తుతం హాలెండ్) ఆటగాళ్లు కూడా ఈ పోటీల్లో పాల్గొన్నారు. దీంతో ఈ పోటీలు ప్రసిద్ధి చెందాయి. ఈ పోటీలపై పెరిగిన ఆసక్తిని చూసి 1960 నుండి పారా ఒలింపిక్స్ పోటీలను అధికారికంగా నిర్వహించడం మొదలుపెట్టారు.
మొదటి పారా ఒలింపిక్స్ క్రీడలు ఎక్కడ జరిగాయి? ఇందులో ఎంతమంది ఆటగాళ్లు పాల్గొన్నారు తాతగారూ?
మొదటి పారా ఒలింపిక్స్ 1960లో రోమ్‌లో నిర్వహించారు. ఇందులో 23 దేశాలకు చెందిన 400 మంది క్రీడాకారులు 8 క్రీడల్లో పాల్గొన్నారు.
పారా ఒలింపిక్స్‌కు సంబంధించి ఇంకా ప్రత్యేకతలేమైనా ఉన్నాయా?
ఒలింపిక్స్ తర్వాత పారా ఒలింపిక్స్ రెండో అతి పెద్ద క్రీడా పోటీలు. ఇందులోనూ ధ్వజారోహణం, టార్చ్ రిలే, పెరేడ్ మొదలైనవి చేస్తారు.
మైండ్, బాడీ, స్పిరిట్
స్పిరిట్ ఇన్ మోషన్
పారా ఒలింపిక్స్‌లోగో ఆదర్శ వాక్యాలు గతంలో 'మైండ్, బాడీ, స్పిరిట్' అని ఉండేవి. తర్వాత వాటిని 'స్పిరిట్ ఇన్ మోషన్'గా మార్చారు.
పారా ఒలింపిక్స్ లక్ష్యమేంటి తాతగారూ?
పారా ఒలింపిక్స్ లక్ష్యం పరస్పర సోదరభావం, ప్రేమను పెంచడంతోపాటు శారీరక లోపాలు ఉన్నా కూడా ఒకవేళ మనసు తలుచుకుంటే ఎన్ని ఆటంకాలున్నా విజయం పొందవచ్చని నిరూపించడం.
మీరు చెప్పేది నిజం తాతగారూ. మనం కూడా ఈ ఆటగాళ్ల నుండి ప్రేరణ పొందాలి.
SONAL SUMIT

# ష్... నవ్వొద్దు... హహ్హహ్హ

ఒక బిచ్చగాడు (బబ్లూతో) : 2 రూపాయల ప్రశ్న, బాబూ?

బబ్లూ : ఫరవాలేదు, నా పక్కన గణితం సార్ నిలబడి ఉన్నారు. వీరినే అడగండి.

\- సోనూ, ముంబై.

అనిల్ (సునీల్)తో : అరేయ్, నువ్వు నీ వేళ్లపై ఈ నంబర్ ఎందుకు రాసుకున్నావు?

సునీల్ : నీకు ఇది కూడా తెలియదా? లెక్కలు వేళ్లపైనే ఉండాలని సర్ చెప్పారు కదా!

\- అభిషేక్, పట్నా.

రోగి (డాక్టర్‌తో) : డాక్టర్‌గారూ, రాత్రిపూట నాకు పీడకలలు వస్తున్నాయి.

డాక్టర్ : కలల్లో నీకేం కనిపిస్తున్నాయి?

రోగి : నేను గుర్రంగా మారి గడ్డి తింటున్నానని కనిపిస్తోంది.

డాక్టర్ : ఇందులో భయపడాల్సిందేముంది? ఇది కలే కదా!

రోగి : కానీ డాక్టర్, పొద్దున నేను లేచేసరికి సగం చాపను తినేస్తున్నాను.

\- వివేక్‌వర్ధన్, ఢిల్లీ.

టీచర్ (సోనూతో) : సోనూ, నేను పాఠం చెప్పేటప్పుడు నువ్వెందుకు మాట్లాడుతున్నావు?

సోనూ : సర్, మీరు పొరబడ్డారు. నేను నిద్రపోయాను.

\- రాజేష్, గుర్గావ్.

బంటీ (చింటూతో) : నేను కళ్లు మూసుకున్నా నాకు అంతా కనిపిస్తుంది.

చింటూ : అవునా, ఏం కనిపిస్తుంది?

బంటీ : చీకటి.

\- ఆయుష్, మీరట్.

మీరు రాసిన పొడుపు కథలు, తెలిసిన చిట్కాలు, గీసిన బొమ్మలు మీ పేరు, వయసు, చిరునామా, ఫోన్ నెంబర్ తెలియజేస్తూ మాకు పంపించండి :
'చంపక్', ఢిల్లీప్రెస్, ఎ-4, శ్రీరామ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, వడాలా, ముంబై-400031.
ఇ-మెయిల్ : writetochampak@delhipress.in

# హోలీ

దీపూ, అతని ఫ్రెండ్స్ హోలీ ఆడుతున్నారు. ఎంతమంది ఫ్రెండ్స్ దగ్గర రంగుల పౌడర్, పిచికారీ గొట్టాలు, నీళ్లు నింపిన బెలూన్‌లు ఉన్నాయో చెప్పండి.



☐ రంగులు ☐ పిచికారీ గొట్టాలు ☐ బెలూన్‌లు

జవాబు చివరి పేజీలో

# స్ట్రాబెర్రీలు ఎన్ని?



జంబో, బ్లాకీ, బేడీ పిక్నిక్ జరుపుకోవడానికి పార్కుకి వెళ్లారు. వాళ్లు తమ లంచ్ బాక్సులను పరస్పరం పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. బేడీ దగ్గర కొన్ని స్ట్రాబెర్రీలున్నాయి. కానీ బేడీ వాటిని పంచుకోవాలనుకోవడం లేదు. అందువల్ల అతను మొత్తం స్ట్రాబెర్రీలలో సగభాగం దాచి పెట్టాడు. ఆ తర్వాత మిగిలిన స్ట్రాబెర్రీలను 3 భాగాలుగా పంచాడు. ఒకవేళ చివరగా బేడీ దగ్గర 12 స్ట్రాబెర్రీలు మిగిలి ఉంటే మొదట్లో అతని దగ్గర ఎన్ని స్ట్రాబెర్రీలు ఉండేవి? చెప్పండి.

జవాబు చివరి పేజీలో

## జానీకి సహాయం చేయండి

మరుసటి రోజు స్కూల్‌కి వెళ్లడానికి జానీకి సహాయం చేయండి. కింద ఇచ్చిన వస్తువులను సరిగ్గా జోడించండి. ఖాళీ స్థానాలను నింపండి.

1. వాటర్ + బాటిల్
2. సాక్సులు + ______
3. ______ + బ్యాగ్
4. యునిఫాం + ______
5. ______ + పెన్సిల్ బాక్స్



జవాబు చివరి పేజీలో

## ఏ రోజు చెప్పండి



చీకూ, మీకూ ఆశ్చర్యపోయారు. కొన్ని రోజుల కిందట వాళ్లు తమ పుస్తకాలు ఎప్పుడు తిరిగిస్తావని బ్లాకీని అడిగితే, 3 రోజుల తర్వాత ఇస్తానని బ్లాకీ చెప్పాడు. ఒకవేళ అతను ఆదివారం ముందు రోజు చెబితే, బ్లాకీ ఏ రోజున పుస్తకాలు తిరిగిస్తాడు?



జవాబు చివరి పేజీలో



## జంపీ షికారు

జంపీ తిరగడానికి బ్లాకీ దగ్గరికి వెళ్లాలనుకున్నాడు. సరైన దారిలో వెళ్లడానికి బదులుగా అతను గుండ్రంగా తిరుగుతూ తిరుగుతూ వెళ్లాలని నిర్ణయించుకున్నాడు.

ఒకవేళ జంపీ తన ఎదురుగా ఉన్న 3 కొమ్మలతో ఊగుతూ దాటిన తర్వాత కుడివైపుకు తిరుగుతాడు. మరో 4 కొమ్మలను దాటుతాడు. తర్వాత ఎడమ వైపుకి తిరిగి 5 కొమ్మలను దాటుతాడు. కుడివైపు తిరిగి 4 కొమ్మలు దాటుతాడు. తర్వాత ఎడమ వైపుకి తిరిగి 7 కొమ్మలు దాటి బ్లాకీ దగ్గరికి చేరతాడు.

నేరుగా వెళ్లడానికి జంపీ ఎన్నిసార్లు ఊగుతూ జంప్ చేయాల్సి ఉంటుంది?

జవాబు చివరి పేజీలో

## చీకూకి దారి చూపండి

రంగులు పడకుండా చీకూకు అతని పిచికారీ గొట్టం వెతకడానికి సహాయం చేయండి.

చీకూ కోసం ఆత్రంగా ఎదురు చూస్తూ, రంగుల పౌడర్ పట్టుకున్న మీకూ, నీళ్లు నింపిన బకెట్ పట్టుకున్న జంబో వైపు వెళ్లకుండా చీకూని కాపాడండి.



జవాబు చివరి పేజీలో

# తేడాలు కనిపెట్టండి

ఇక్కడ ఇచ్చిన 2వ బొమ్మలో 10 తేడాలున్నాయి.
మీరు ఆ తేడాలను వెతికి చెప్పండి.

1



2






## ఎన్ని చతురస్రాలున్నాయి?

ఈ బొమ్మలో మీకు ఎన్ని చతురస్రాలు కనిపిస్తున్నాయో చెప్పండి

ఎ. 8

బి. 15

సి. 32



జవాబు : 15

## తెలిస్తే చెప్పండి



ఒక కోతి, ఒక ఉడుత,
ఒక పక్షి కొబ్బరి చెట్టు
పైకి పరుగులు పెడుతున్నాయి.
చెట్టుపై ఉన్న అరటి గెల
ముందుగా దేనికి దొరుకుతుంది?

జవాబు : వీటిలో ఎవరికీ అరటి గెల దొరకదు.
ఎందుకంటే కొబ్బరి చెట్టుకు అరటిపళ్లు కాయవు.

# టోనూ హోలీ ఆట

కథ ● పారుల్ మహేశ్వరి

‘రేయ్ టోనూ, పొద్దున్నే ఎక్కడికి వెళుతున్నావు?’ టోనూ కుందేలును చూస్తూనే అతని ఫ్రెండ్ మంగలూ ఎలుక అడిగాడు. దానికి టోనూ ‘మంగలూ, నీకు తెలియదా? హోలీ పండుగ దగ్గరల్లోనే ఉంది. నేను హోలీ ఆడడానికి అడవి నుండి మోదుగు పూలు తీసుకురావడానికి వెళుతున్నాను. నువ్వు కూడా నాతో రా. మనిద్దరం కలసి పూలు కోసుకొద్దాం’ అన్నాడు. ‘మంగలూ ఇంకో విషయం. మా అమ్మ నాతో ఓసారి చెప్పింది. అమ్మ తన చిన్నతనంలో మోదుగు పూలతో చేసిన రంగులతోనే హోలీ ఆడేదాన్నని చెప్పింది. తన ఫ్రెండ్స్‌తో కలసి అమ్మ పూలు తీసుకురావడానికి వెళ్లేదని, తర్వాత వాటితో రంగులు తయారు చేసేవాళ్లమని చెప్పింది’

‘వాటితో తమకెంతో సరదాగా ఉండేదని చెప్పింది. పూలతో చేసిన రంగులతో చర్మం చెడిపోదు. రంగులు కూడా తొందరగా పోతాయని చెప్పింది. నీకు గుర్తుందా? మంగలూ, పోయిన సంవత్సరం విక్కీ పావురం హోలీ ఆడిన రెండు రోజుల వరకు స్కూల్‌కి రాలేకపోయాడు. దానికి కారణం చెడు రంగుల కారణంగా తన శరీరమంతా మండిపోయింది. అందుకే ఈసారి మనం పూలతో చేసిన రంగులతో హోలీ ఆడాలని అనుకున్నాను’ అని చెప్పాడు మళ్లీ.

టోనూ చెప్పిన దానికి మంగలూ కూడా సరేనని అతనితో కలసి బయలుదేరాడు. టోనూ, మంగలూ తమ ఊరి బయటకు వచ్చారు. కానీ వారికి ఎక్కడా మోదుగు పూలు కనిపించలేదు. తిరిగి తిరిగి అలసిపోయి నిరాశతో ఇంటికి తిరిగి వచ్చారు.

టోనూ ఉదాసీనంగా ఉండడం చూసి అతని తల్లి ‘టోనూ, నువ్వెందుకు దిగులుగా ఉన్నావు?’ అని అడిగింది.



'మమ్మీ నేను, మంగలూ కలసి ఊరి బయట మోదుగు పూలు తీసుకురావడానికి వెళ్లాం. కానీ మాకు ఒక్క పువ్వు కూడా దొరకలేదు' అని తల్లితో చెప్పాడు.

అందుకామె 'టోనూ, మోదుగు పూలు అడవిలో ఉంటాయి. మన ఊరి చుట్టుపక్కల అడవులు అంతరించిపోతూ ఉన్నాయి. ఇక నీకు పూలెక్కడ దొరుకుతాయి? నువ్విప్పుడు నిరాశ చెందకు. అయినా హోలీ ఆడితే నీళ్లన్నీ వృథా అవుతాయి. ఇప్పుడు నీటి కొరత కూడా ఉంది. అందుకే నువ్వు ఈసారి నీ ఫ్రెండ్స్‌తో 'తిలకం హోలీ' ఆడు. దీనితో నీళ్ల పొదుపు అవుతాయి' అని చెప్పింది. కానీ టోనూ రకరకాల రంగులు, నీళ్లతో హోలీ ఆడాలనే పట్టుదలతో ఉన్నాడు. అతను తల్లి చెప్పిన విషయం అర్థం చేసుకోవడానికి సిద్ధంగా లేడు. 'నేనైతే చక్కగా హోలీ ఆడతాను. నేను బాగా ఆడుకుంటాను' అని పాట పాడుతూ తన గదిలోకి వెళ్లిపోయాడు.

హోలీ రోజున పొద్దున్నే మంగలూ ఎలుక, డబ్బూ ఎలుగుబంటి, యమ జింక, కుక్కు నెమలి సోనా పక్షి, చింకీ ఉడుత టోనూ ఇంటికి హోలీ ఆడడానికి వచ్చారు. స్నేహితులందరూ కలసి ఎంతో సందడి చేశారు. టోనూ తల్లి వద్దని చెప్పినా కూడా, నీళ్ల ట్యాంకు మొత్తం ఖాళీ చేసేశారు.

డబ్బూ అందరితో 'ఒక బకెట్ నీళ్లు మిగిలాయి. వీటిని బెలూన్‌లో నింపి కింద వెళుతున్న వారిపై విసిరేద్దాం' అన్నాడు. 'అలా చేయవద్దని' చింకీ చెప్పడంతో బెలూన్‌లో నీళ్లు నింపి విసిరేసే ఆటను ఈసారి టోనూ మిత్రబృందం ఆడలేదు.

చింకీ వారితో 'పోయినసారి పిల్లలు పైనుండి బెలూన్ విసిరేసి మా అంకుల్ కళ్లద్దాలు విరగ్గొట్టారు.





SONAL & SUMIT

అది నాకు నచ్చలేదు' అని చెప్పింది.

సోనా పక్షి 'గుర్రం సవారీ' ఆట ఆడదామని చెప్పింది. అందరూ ఆడసాగారు. అప్పుడే టోనూ తల్లి పిల్లలందరి కోసం వేడి వేడి సమోసాలు, గులాబ్ జాములు తీసుకు వచ్చింది. టిఫిన్ చూడగానే పిల్లలందరికీ నోరూరింది. పిల్లలంతా టిఫిన్ చేయడంలో మునిగిపోయారు. టిఫిన్‌ల కార్యక్రమం పూర్తికాగానే కుక్కు అంత్యాక్షరి ఆడదామంది. అందరూ ఆడడం మొదలుపెట్టారు.

అలా ఆడుతూ, ఆడుతుంటే సాయంకాలం ఎప్పుడైందో పిల్లలకు తెలియనేలేదు.

సాయంత్రం పిల్లలందరికీ అలసటగా అనిపించింది. అందరూ 'బాయ్' చెప్పుకుని వెళ్లిపోయారు.

ఇంటికి చేరగానే మంగలూ, డబ్బూ, యషు అందరూ తమ తల్లితో స్నానం చేయడానికి నీళ్లు అడిగారు. కానీ వారి ఇళ్లలో ఈరోజు కుళాయి నీళ్లు రాలేదు. దాంతో స్నానం చేయడానికి నీళ్లే లేవు. టోనూ పరిగెత్తుకుంటూ మంగలూ ఇంటికి వెళ్లాడు. అయితే మంగలూ ఇంట్లోనూ నీళ్లు అయిపోయాయి. తర్వాత ఫ్రెండ్సందరూ నది దగ్గరకు వెళ్లి స్నానం చేయాలని ప్లాన్ వేశారు. కానీ నది దగ్గరికి వెళితే అందులో నీళ్లే లేవు. నది ఖాళీగా ఉంది. రాత్రి వరకు రంగులతో నిండిన ముఖాలతో ఉన్న పిల్లలు పూర్తిగా అలసిపోయారు. వారికి నిద్ర ముందుకొస్తోంది.

టోనూ ఇంటికి తిరిగి రాగానే అతని తల్లి అలసిన టోనూ ముఖం చూసి ఎలాగోలా స్నానానికి నీళ్లు ఏర్పాటు చేసింది. దాంతో టోనూకి ఉపశమనం కలిగింది. ఇంతసేపు నీళ్ల కోసం ఇబ్బందిపడడంతో టోనూకి నీళ్ల ప్రాముఖ్యత తెలిసింది. టోనూ తల్లికి మాట ఇస్తూ 'నేను ఎప్పుడూ హోలీకి నీళ్లను ఇలా వృథా చేయను. నా ఫ్రెండ్స్‌తో కూడా నీళ్లు వృథా చేయవద్దని చెబుతాను. మేమందరం కూడా మీలాగే 'తిలకం హోలీనే ఆడతాం' అని చెప్పాడు. టోనూ తెలివైన మాటలు, అర్థం చేసుకున్న తీరు చూసి తల్లి అతన్ని ప్రేమగా హత్తుకుంది. ●






## జవాబుల పేజీ :

**పేజీ 8 - సహాయం చేయండి :**



**పేజీ 24 - ఒకేలా కనిపించేవి వెతకండి :** 1, 4

**పాదాలు గుర్తించండి :** బాలుడు, బాతు, గుర్రం, గ్రద్ద, కుక్క

**పేజీ 28 - పూల పేర్లు చెప్పండి :**




**పేజీ 40 - సరైన వాక్యం చెప్పండి :** 1. కోతి తన నాలుగు కాళ్లతో నడుస్తుంది. 2. సైనికుడు యుద్ధం చేస్తాడు. 3. సముద్ర తీరాల్లో మీకు సముద్రపు నత్త దొరుకుతుంది.

**పేజీ 46 - కోడి పిల్ల రోజు :** ఒక చిట్టి కోడి పిల్ల ఉండేది. దానికి రోజంతా తన గూడులో ఉండడమే ఇష్టం. అది ఎప్పుడూ బయటికి ఆడుకోవడానికి వెళ్లకపోయేది. కానీ ఒకరోజు తల్లి కోడి దాన్ని బయటకు వెళ్లి, కొన్ని వ్యాయామాలు చేయమని చెప్పింది. బయట అది వానపాములు, ఇతర కోడి పిల్లలను చూసింది. దాన్ని చూసి కోడి పిల్లలు 'రా, మాతో ఆడుకుందువుగానీ' అని పిలిచాయి. చిట్టి కోడి పిల్ల మైదానమంతా ఆడుతూ తిరగసాగింది. అవి చెట్టు వైపు పరిగెత్తాయి. వానపాముల పైనుంచి దూకాయి, చివరగా పచ్చని గడ్డిలో పడుకున్నాయి. తర్వాత గూడులోకి వచ్చిన కోడి పిల్లను తల్లి కోడి ఇలా అడిగింది. 'ఈరోజు ఎలా గడిచింది?' అప్పుడు చిట్టి కోడిపిల్ల చిరునవ్వు నవ్వి 'చాలా బాగుంది' అని చెప్పింది.

**పేజీ 51 - హెూలీ :** రంగు-3, సిరెంజి-5, బెలూన్-7.

**పేజీ 52 - స్టాబెర్రీలు ఎన్ని? :** 18

**జానీకి సహాయం చేయండి :**

1. వాటర్ + బాటిల్. 2. సాక్సులు + బూట్లు. 3. పుస్తకాలు + బ్యాగు.
4. యూనిఫాం + హ్యాంగర్.
5. పెన్సిల్స్ + పెన్సిల్ బాక్స్.



**ఏ రోజు చెప్పండి :** మంగళవారం.

**పేజీ 53 - జంపీ షికారు :** 11 సార్లు.

## మీరు జలుబు, పడిశం, ముక్కు దిబ్బడ, రొంప, దగ్గు, గొంతు గరగరతో ఇబ్బందిపడుతున్నారా?

# ఈ వ్యాధులన్నింటికీ డాక్టర్లు సూచించిన కూకా కాఫ్ సిరప్ వాడండి.

తులసి

ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

వాసా

ఇది తెమడను కరిగించి బయటకు పంపుతుంది.

యష్టిమధు

ఇది గొంతు వ్యాధులను తగ్గిస్తుంది.

100% Ayurvedic
Non Addictive
Non Alcoholic

కులంజన్

ఇది శ్వాస సంబంధ రోగాలను తగ్గిస్తుంది.

పిప్లీ

ఇది కఫం ఉత్పత్తిని ఆపుతుంది.

**Doctor's Recommended**






ముల్తానీ కూకా కాఫ్ ఫైటర్, కూకా టాబ్లెట్ కూడా లభిస్తుంది

## Multani Pharmaceuticals Ltd.

H-36, Connaught Place, New Delhi-110001
Helpline : 09654350720, 09654350711, 09654350712
e-mail : multaniayurveda@hotmail.com, Website : www.multani.org

(REGISTERED) RNI 32462/77 AP/DL(C)-14/1025/2013-15 P.O. SRT Nagar Posting Dt. 28 to 04. Published on 15/02/2014.


Vishv Books

## EVERYDAY SCIENCE

The books in this **series** have been prepared in accordance to NCF.

Weblinks and CD-ROM support are provided to encourage self study and make learning interactive.






**Fact to know**

The cultivation of seafood is known as mariculture or simply fish farming.

**Formative Assessment**

Exercise 3

1. Which animal food is a rich source of protein?
2. Write the uses of honey.
3. What are the benefits of having fish oil?

FOOD HABITS OF LIVING ORGANISMS

Carbon dioxide is absorbed through pores in the leaves called stomata

When the sun shines, chlorophyll in the leaves traps sun's energy

In the leaves, photosynthesis reaction takes place to make sugar

Oxygen comes out into the air to be utilised by animals

**Active Learning**

A. Write the scientific terms for the following.

1. Animals which provide us with milk.
2. A place wh... us now see how light behaves when it is made to fall on a mirror.

Properties of image formed i...

1. Image is erect, virtual.
2. Image is laterally inverted.
3. Image is as far behind the mirror as the object in front of it.

Difference between image and shadow

| Image | Shadow |
|---|---|
| • Is formed when light is reflected from a mirror or a | • Is formed when the path of light gets obstructed by an |

**VALUE BASED QUESTION**

Mohini cannot see the blackboard properly from the back seat. She is shy of telling her teacher about this. Her friend, Neena observes that Mohini's handwriting is not as neat as it is when she sits in the front seat and writes her work from the board. Neena offers her seat in the front row to Mohini. Which value is depicted by Neena?

**Group Activity**

Divide the class into groups of six students each. Assign them names like **Producer**, **Herbivore**, **Carnivore**, **Omnivore**, **Saprophyte** and **Parasite**. Let each group talk about their food habits. Bring pictures in support of the group's food habit and tell the features which make them suited to the particular food habit.

**Discussion**

Form groups of 6–7 students. Discuss about the food they have in their lunch boxes. Now, discuss about the following points:

**Chapter Review**

- All living things need food to obtain energy.
- The energy they get from food is utilised for their growth, development and to carry out everyday activities.

## PLUS POINTS

- Well-structured text
- CCE-tagged exercises
- HOTS questions
- Value-based questions
- Concept maps and tables
- Fun-time activities
- Science experiments
- Web links
- Go Green Pages
- Model Test Papers (FA and SA)
- CD-ROM support

**Teacher's Manual Available**

A-36, Site-IV, Industrial Area, Sahibabad-201010 U.P. (India), Ph..: +91-120-4129946, 4111552, 4111553 Fax: +91-120-2895337
email: mybook@vishvbook.com | visit us at: www.vishvbook.com

VV161/EFP